నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 06, మార్చి 2023 | 16 పేజీలు

అన్ని వర్గాలను కలుపుకుపోతేనే అభివృద్ధి సాధ్యం

16లో...

పార్టీలకతీతంగా కేసీఆర్‌కు అండగా నిలవాలి

దేశ రాజకీయాలు కేసీఆర్‌తోనే సాధ్యం :మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

గాడి తప్పిన.. విద్యా ధానం

వివరాలు 2లో..

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల మొదటి వారం నుండి జరగబోయే 10వ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని విద్యాశాఖ మంత్రి డీఈవోలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 15వ తేదీ నుండి మొదలు అవుతున్న ఇంటర్ పరీక్షలు పూర్తి అయిన అనతికాలంలోనే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ఉత్తీర్ణత శాతం ఉండా లని ప్రభుత్వం నుండి జిల్లా విద్యాధికారులపై ఒత్తిడి పెరగడంతో జిల్లా అధికారులు స్థానిక, మండల ఎంఈవోలపై, ప్రధానోపాధ్యాయులపైన తీవ్ర ఒత్తిడిని తీసుకొస్తున్నట్లు సమాచారం.

పది తప్ప .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు

నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి

పని ఒత్తిడితో అనారోగ్య భారిన పడుతున్న ఉపాధ్యాయులు

సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?

డబుల్ బెడ్ రూం ఇళ్లపై.. శ్వేతపత్రం విడుదల చేయాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్

తిరుమలగిరి 05 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్ని డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఎంత మంది పేదలకు పంచారో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 10 లక్షల కోట్ల నిధుల పైన శ్వేత పత్రం విడుదల చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మట్లాడుతూ డబల్ బెడ్ రూం ఇళ్లు పేదలకు ఇస్తామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటి వరకు పేదలకు డబల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వలేదని కట్టిన డబల్ బెడ్ రూం ఇండ్లు నాణ్యత లేకుండా ఉండి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి

2వ పేజీలో...

ప్రశాంతంగా సీవోఈ ప్రవేశ పరీక్ష

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 26 కేంద్రాలు

93.84 శాతం విద్యార్థుల హాజరు

పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహణ

నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ 20023-24 విద్యా స ంవత్సరంలో సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ఇంటర్మీడియెట్‌లో ప్రథమ స ంవత్సరానికి గాను ఆదివారం సీఓఈ(సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్సీ) కామన్ ఎంట్రెన్స్ టెస్ ్ట పకడ్బ ందీగా నిర ్వహించారు. ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలో ఈ ఎ ంట్రెన్స్ టెస్ట్ ప్రశాంతంగా జరిగిందని అధికారులు పేర్కొన్నారు. ప్రథమ స ంవత్సరం ఎ ంపిసి, బైపిసి, సీఈసీ, ఎంఈసీ కోర్సుల్లో ప్రవేశానికి గాను ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలో 26 కేంద్రాల్లో ఎంట్రెన్స్ టెస్టును నిర్వహించారు. 93.84 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు నల్లగొ ండ ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తెలిపారు. నల్లగొ ండ జిల్లాలోని 12 పరీక్షా కే ంద్రాల్లో 5861 మంది విద్యార్థులను కేటాయించారు. 5475 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 93.41 శాతం హాజరైనట్లు పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లాలోని తొమ్మిది పరీక్షా కేంద్రాల్లో 3920 మంది

2లో...

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ : ఎప్పుడూ ప్రభుత్వ విధానాలతో పాటు కాంగ్రెస్ పార్టీ వ్యవహార శైలి, నాయకుల పనితీరుపై విమర్శించే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేడు పీసీసీ ఉపాధ్యక్షులు డాక్టర్ చెరుకు సుధాకర్‌ని, అతని కుమారుడు సహోస్‌ను, ఆసుపత్రిని తన అభిమానులు కూల్చివేస్తారంటూ, చంపుతారని బెదిరింపులు చేయడం జిల్లా రాజకీయాలలో దుమారం లేపుతుంది.

2 లో..

కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కలకలం

చెరుకు సుధాకర్‌ను చంపేస్తామని బెదిరిస్తున్న ఎంపి కోమటిరెడ్డి

సుధాకర్ కొడుకు సుహోస్‌కు ఫోన్ చేసి బూతు పురాణం

సోషల్ మీడియాలో ఫోన్ ఆడియో రికార్డు క్లిప్ వైరల్

హాట్ టాపిక్‌గా మారిన కోమటిరెడ్డి వాఖ్యలు

గాడి తప్పిన విద్యావిధానం

(మొదటి పేజీ తరువాయి..)

గత మూడు సంవత్సరాలలో కరోనా మహమ్మారితో పాఠశాలలు నడవక ఆన్‌లైన్ క్లాసులపై ఆధారపడి కుంటుపడిన విద్యావ్యవస్థ ఒక్కసారిగా 7వ తరగతి సగభాగం నుండి 10వ తరగతిలోకి అడుగుపెట్టిన విద్యార్థులకు సబ్జెక్టులపై పూర్తి అవగాహన లేక ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయో స్థితిలో తీవ్ర ఒత్తిడికి లోనవుతున్నారని, 8,9 తరగతుల యొక్క పాఠాలు 10వ తరగతి పాఠాలకు పునాదిగా ఉంటాయని, అటువంటి పాఠాలను అభ్యసించకుండా విద్యార్థులు 10వ తరగతిలోకి అడుగు పెట్టి ఉపాధ్యాయులు చెప్పేది అర్థం చేసుకోలేక, చదువులలో నైపుణ్యం సాధించలేక తీవ్ర ఒత్తిడికి లోనై అనారోగ్యానికి గురవుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

-పది తప్ప .. ప్రాథమిక విద్యపై పర్యవేక్షణ కరువు

రాష్ట్ర ప్రభుత్వం నుండి మండల స్థాయి అధికారుల వరకు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించి పాఠశాలల వారీగా, మండలాల వారిగా, జిల్లాల వారిగా ముందుండాలని తపన పడుతున్నారే తప్ప విద్యార్థుల మానసిక స్థితిని పరిగణలోకి తీసుకుని వారిని ఆ దశగా విద్యనభ్యసించేటట్లు పర్యవేక్షణ జరగడం లేదని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. నేడు అచ్చులు, హల్లులు రాని విద్యార్థులను నేరుగా 1వ తరగతి నుండి కరోనా అనంతరం 4,5వ తరగతులలో కూర్చోబెట్టి విద్యనభ్యసిస్తున్నారు. 4,5వ తరగతులకు పాఠాలు బోధించడానికి వచ్చే ఉపాధ్యాయులకు అచ్చులు, హల్లులు రాని విద్యార్థులకు ఏమి చెప్పాలో అర్థం కాక అయోమయానికి గురవుతున్నారు. మరలా విద్యార్థిని మొదటి నుండి అచ్చులు, హల్లులు నుండి ప్రాథమిక స్థాయిలో విద్యను బోధించాల్సి వస్తుందని అనేక మంది టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థుల యొక్క విద్యాభోధనపై పర్యవేక్షణ చేయాల్సిన అదికారులు పూర్తిగా గాలికి వదిలి అకస్మాత్తుగా ఒక 10వ తరగతికి చేరుకున్న తరువాత విద్యార్థులపై అదనపు తరగతులు నిర్వహించి ఒత్తిడికి గురి చేయడం వలన ఫలితం ఏమిటని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రభుత్వానికి విద్యార్థుల పట్ల పూర్తి నిబద్ధత ఉంటే ప్రాథమిక స్థాయి నుండే వారి విద్య గురించి పర్యవేక్షిస్తూ ఉన్నత ప్రమాణాలు కలిగిన విద్యను బోధించడానికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

-నూరు శాతం ఉత్తీర్ణత కోసం అధికారుల ఒత్తిడి

గత రెండు నెలల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు మొదలగు వాటిల్లో 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని అధికారులు ఒత్తిడి తేవడంపై ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నాయి. గత 9 సంవత్సరాల నుండి మండల విద్యాశాఖాధికారులను నియమించకుండా సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయులనే మండలాల వారీగా మండల విద్యాశాఖాధికారిగా (ఎంఈవో)గా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం కాలం వెళ్ళదీస్తుందని, దీనిపై ప్రశ్నిస్తే కోర్టులో వీటిపై కేసులు నడుస్తున్నాయనే దాటవేయు ధోరణి ప్రదర్శిస్తుందని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ప్రధానోపాధ్యాయులు మండల విద్యశాఖ బాధ్యతలలోను, ఇటు వారి విధులు నిర్వహిస్తున్న పాఠశాలలోను పూర్తి స్థాయిలో పనిచేయలేక మానసిక ఒత్తిడికి లోనై అనారోగ్యభారిన పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాక గత సుమారు 9 సంవత్సరాలు పైబడి నుండి బదిలీ లేకుండా ఒకే ప్రదేశంలో పనిచేపిస్తున్నారని ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో పదోన్నతులు లేని ఏకైక శాఖ విద్యశాఖనే అని, పోలీసు శాఖలో కానిస్టేబుల్ స్థాయి నుండి డీఎస్పీ వరకు, రెవెన్యూ శాఖలో ఎల్‌డీసీ స్థాయి నుండి ఆర్‌డీవో వరకు పదోన్నతులు ఉండగా ఒక విద్యశాఖలోనే ఉపాధ్యాయులుగా నియమించబడి ఉపాధ్యాయులుగానే పదవి విరమణ పొందుతున్న ఏకైక శాఖ అని ఉపాధ్యాయ సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు నూరు శాతం ఉత్తీర్ణతపై ఒత్తిడి తగ్గించి విద్యార్థుల మానసిక స్థైర్యం పెంపొందించే విధంగా సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన విద్యను అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

-సబ్జెక్టుపై పట్టు లేకుండా నూరు శాతం ఉత్తీర్ణత సాధ్యమేనా ..?

కరోనా కష్టకాలంలో అటకెక్కిన చదువులతో విద్యార్థులు నేరుగా ఏడవ తరగతి మధ్యభాగం నుండే 10వ తరగతిలో అడుగు పెట్టి వారు గతంలో చదివింది మర్చిపోయి కొత్తగా ఉపాధ్యాయులు చెప్పేది అర్థం కాక అయోమయ స్థితిలో ఉన్న విద్యార్థుల నుండి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని, ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకురావడం ఎంత వరకు సమంజసం అని ఉపాధ్యాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి. అధికారుల ఒత్తిడికి లోనై నూరు శాతం ఉత్తీర్ణత సాధించే క్రమంలో కొన్ని చోట్ల విద్యార్థులతో చూసి రాతలు రాయించే పరిస్థితులు తప్పవని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉపాధ్యాయులే దగ్గరుండి విద్యార్థుల చేత చూసి రాతలు రాపిస్తే రాబోయే రోజుల్లో విద్యార్థుల విద్యా ప్రమాణాలు ఏ విధంగా కొనసాగుతాయో అర్థం చేసుకో వచ్చునని విద్యాసంఘాలు ఆరోపిస్తున్నాయి. కార్పొరేట్ పాఠశాలల ర్యాంకులను చూసి, ప్రభుత్వ అధికారులు కూడా ధీటుగా, రాష్ట్రంలో కెల్లా అన్ని జిల్లాలో కన్నా మన జిల్లానే ఉత్తీర్ణత శాతం పెంచుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకులు రావాలని ఆరాట పడడం ఎన్ని తప్పులకు దారి తీస్తుందోనని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులలో ఫలితాల అనంతరం వచ్చే మెమోలను, ఒత్తిడిలను ముందే ఊహించి అనేక చోట్ల విద్యార్థుల తప్పుడు పనులకు ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లు విద్యాసంఘాలు ఆరోపిస్తున్నారు.

డబుల్ బెడ్ రూం ఇళ్లపై శ్వేతపత్రం విడుదల చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఉందన్నారు. ముఖ్యమంత్రి తాను ప్రగతి భవనం పెద్దగా కట్టించుకున్నారని పేదలకు మాత్రం ఇండ్లు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని విమర్శించారు. రైతులకు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పటి వరకు చేయకపోవడంతో రైతులకు బ్యాంకులలో వడ్డీ పెరిగిపోయి మళ్లీ అప్పు దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరణి పోర్టులో రైతులకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని ధరణి పోర్టల్‌ను కెసిఆర్ బ్యాచ్‌కు అనుకూలంగా మలుచుకుంటున్నారని ఆయన విమర్శించారు. సూర్యాపేట జిల్లాలో ఐకెపి కేంద్రాలలో జరిగిన రైతుల ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో లిక్కర్ ఆదాయం గతంలో 10 వేల కోట్లు ఉంటే ఇప్పుడు 40 వేల కోట్ల ఆదాయం వస్తుందని చెప్పారు. కెసిఆర్ కూతురు కవిత లిక్కర్ దందాలో ఇరుక్కుందని ఏలాంటి తప్పు చేయకుండా ఉంటే కెసిఆర్ తన కూతురు తప్పు చేయలేదని ప్రకటించాలని డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీలు తొమ్మిదిసార్లు, బస్ ఛార్జీలు ఏడు సార్లు పెంచారని భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ప్రజలను దోపిడి చేస్తున్నారని చెప్పారు. అన్ని రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రంలో పెట్రోల్, డిజిల్‌కు రేట్లు ఎక్కువగా ఉందన్నారు. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం అధికంగా ఫీజు వసూలు చేయడమే దీనికి నిదర్శనమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ప్రీతి మృతి ప్రభుత్వ హత్య అని ఆయన విమర్శించారు. ప్రజలను దోపిడి చేస్తున్న కెసిఆర్‌కు ప్రజల ఉసురు తగలక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ధ్రాన కార్యదర్శి జి.ప్రేమేందర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యాక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జీ కడియం రామచంద్రయ్య, మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, మాజీ మంత్రి రవిందర్‌నాయక్, నీలా రాథోడ్, గోలి మధుసుదన్, ఎర్రబెల్లి ప్రదీప్‌రావు, బయ్యని చంద్రశేఖర్, వై.దీనదయాళ్, ఎం.యాదగిరి, జె.శోభరాణి, పేరాల పూలమ్మ, హనుమంతు, కొండ సోమయ్య,మల్లేపాక సాయిబాబా, సంతోషినాయక్, మూల వెంటరెడ్డి, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా సీవోఈ ప్రవేశ పరీక్ష

(మొదటి పేజీ తరువాయి..)

విద్యార్థులను కేటాయించారు. 3706 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 94.54 శాతం విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఐదు పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. 2017 మ ంది విద్యార్థులకు గాను 1890 మంది విద్యార్థులు హాజరు కాగా 93.70 శాతం మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 26 పరీక్షా కేంద్రాల్లో 11,798 మంది విద్యార్థులకు గాను 11,071 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. 93.84 శాత ం మంది విద్యార్థులు హాజరైనట్లు ఆర్‌సీవో పేరొ ్కన్నారు. సూర్యాపేట డిగ్రీ కళాశాల, జాజిరెడ్డిగూడెం పరీక్షా కేంద్రాలను ఆర్‌సీవో అరుణకుమారి తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ విషయమై ఆరా తీశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. విద్యార్థులకు సరిపడా సౌకర్యాలు కల్పించాలనే విషయమై సీఎస్, డీపోలను అడిగి తెలుసుకున్నారు. ఉదయం 10 గంటల నుండి మద్యాహ్నం 1 గంటల వరకు ప్రవేశ పరీక్షను నిర ్వహించారు. ఉదయం 9 గంటలకే విద్యార్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించారు. ఓఎంఆర్ పద్ధతిపై పరీక్షను నిర్వహి ంచారు. పరీక్షా కేంద్రాల 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు నిర్వహించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు సీవోఈ ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గాను ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించగా ధరఖాస్తులు చేసుకున్న విద్యార్థులు హాజరయ్యారు. వచ్చిన మారు ్కల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన ఆయా సీవోఈ కళాశాలల్లో సీట్లు కేటాయించనున్నారు. అన్ని కేంద్రాల్లో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించామని ఆర్‌సీవో అరుణకుమారి తెలిపారు.

టిజి యుజి సెట్‌కు 92.08 శాతం హాజరు:

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలల్లో 2023-24 విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను ఆదివారం నిర్వహించిన టిజి యుజి సెట్ ప్రశాంతంగా జరిగింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆరు పరీక్షా కేంద్రాల్లో ఈ ప్రవేశ పరీక్షను నిర్వహించగా 92.08 శాతం విదా ర్థులు హాజరైనట్లు నల్లగొ ండ ఆర్‌సీవో హెచ్. అరుణకుమారి తెలిపారు. నల్లగొండ జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాల్లో 1515 మంది విద్యార్థులకు గాను 1393 మంది విద్యార్థులు హాజరు కాగా 122 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. 91.95 శాతం విద్యార్థులు పరీక్షలు రాశారు. సూర్యాపేట జిల్లాలోని రెండు పరీక్షా కేంద్రాల్లో 950 మంది విద్యార్థులకు గాను 886 మంది పరీక్షకు హాజరు కాగా 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 93.26 శాతం విద్యార్థులు హాజరయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఒక్క పరీక్షా కేంద్రాన్ని కేటాయించగా 400 మంది విద్యార్థులకు గాను 359 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 41 మంది విద్యార్థులై గైర్హాజరయ్యారు. 89,75 శాతం మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఉమ్మడి నల్లగొ ండ జిల్లాలోని ఆరు కేంద్రాల్లో 2865 విద్యార్థులకు గాను 2638 మంది పరీక్షకు హాజరు కాగా 227 మంది గైర్హాజరయ్యారు. 92.08 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఆర్‌సీవో అరుణకుమారి సూర్యాపేటలోని రెండు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేశారు. పకడ బ్బందీ పరీక్షల నిర్వహణకు చర్యలు తీసుకున్నారు. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు ధరఖాస్తులు చేసుకుని హాజరయ్యారు.

కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కలకలం

(మొదటి పేజీ తరువాయి..)

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ విమర్శించే బిజెపిలో చేరగా అన్న కోమటిరెడ్డి మాత్రం హస్తం పార్టీలోనే ఉంటూ ఆ పార్టీని ఇబ్బంది పెట్టేలా మాట్లాడుతూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. ఇప్పటివరకు ఆరోపణలు, విమర్శలు మాత్రమే చేసిన కోమటిరెడ్డి తాజాగా చంపుతానంటూ బెదిరింపులకు పాల్పడ్డారు. టిపిసిసి ఉపాధ్యక్షులు చెరుకు సుధాకర్‌ను చంపేందుకు తన అనుచరులు తిరుగుతున్నారని వారం కంటే ఎక్కువ రోజులు బతకడం కష్టమంటూ సుధాకర్ కొడుకు సుహాస్‌కు స్వయంగా ఫోన్ చేసి హెచ్చరించారు. ఇందుకు సంబంధించిన ఫోన్ కాల్ ఆడియో వైరల్‌గా మారింది. కోమటిరెడ్డి ఫోన్ చేసి ఇష్టమొచ్చినట్లు నోరుపారేసుకున్నారు. సుధాకర్‌ను చంపేందుకు వంద వెహికిల్స్‌లో తిరుగుతున్నారు. నిన్ను చంపుతారు. నీ హాస్పిటల్‌ను కూలగొడుతారు. నేను లక్షల మందిని బతికించాను. వారందరినీ నేను కంట్రోల్ చేయలేను. వాడు(చెరుకు సుధాకర్) వాడు జైల్లో పడితే నేను ఒక్కడినే పోయాను. అతన్ని ఎవరూ పట్టించుకోలేదు. ప్రజల్లో తిరిగినా నాపై స్టేట్‌మెంట్ ఇస్తే ఊరుకోం. చంపేయడం ఖాయం అని కోమటిరెడ్డి అల్టిమేటం జారీ చేశారు. కోమటిరెడ్డి బెదింపులు జిల్లా రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. సుధాకర్‌పైతీవ్ర పదజాలంతో దూషించడాన్ని తప్పుబడుతున్నారు.

దుమారం రేపుతున్న కోమటిరెడ్డి వ్యాఖ్యలు..

తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీకీ 60 సీట్లు రావని, హంగ్ అసెంబ్లీ ఏర్పడుతుందని అన్నారు. దీంతో ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు కలవక తప్పదన్నారు. కాంగ్రెస్ ఒంటరిగా 40నుండి50 సీట్లు వస్తాయని తెలిపారు. అయితే కోమటిరెడ్డి వ్యాఖ్యలను చెరుకు సుధాకర్ ఖండించారు. దీంతో ఆగ్రహానికి గురైన కోమటిరెడ్డి, సుహాస్‌కు ఫోన్ చేసి బెదిరించాడనే ప్రచారం జరుగుతుంది. కాగా కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీలో రాజకీయ దుమారం రేగు తోంది. పొత్తులపై కోమటిరెడ్డి వ్యాఖ్యలతో కాంగ్రెస్ సీనియర్ నేతలు రగిలి పోతు న్నారు. పార్టీకి నష్టం కలిగించేలా కోమటిరెడ్డి మరో వివాదంలో కోమ టిరెడ్డి వెంకట్‌రెడ్డి చస్తారంటూ బెదిరించిన ఆడియో వైరల్ టిపిసిసి ఉపాధ్య క్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ కుమారుడు డాక్టర్ సుహాస్‌కు ఫోన్ చేసి మీ ఇద్దరిని తన అభిమానులు చంపుతారని వంద వెహికిల్స్‌లో తిరుగుతు న్నారని వారం రోజుల్లో చంపెస్తారని తీవ్ర పదజాలంతో బెదిరించిన ఆడియో సామా జిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. నిన్న మొన్న పార్టీలోకి వచ్చి నన్ను విమర్శిస్తాడా వాడిని వదిలేది లేదన్నారు. వాడు క్షమాపణ చెప్పకపోతే వాడి ని చంపుతారని, ఇంటి పార్టీ ఏందిరా...అతను పిడి యాక్టు కేసులో జైల్లో పెడితే తాను ఒక్కడినే వెళ్ళి పరామర్శించానని, కౌన్సిలర్‌గా గెలవ నోడు పదే పదే నన్ను విమర్శించడం ఏమిటంటూ కోమటిరెడ్డి మండి పడ్డారు. 25 ఏళ్ళ రాజకీయ జీవితంలో లక్షల మందిని బతికించిన నేను వారిలో చాలా మంది ఇప్పటికే తనపై చెరకు సుధాకర్ చేసిన విమర్శల పట్ల మండిపడుతూ అతడిని చంపుతాంటూ బయలుదేరారని, తాను ఎంత మందిని అపుతానని, నిన్ను కూడా చంపేస్తారు. నీ హాస్పిటల్ ఉండదు అని ఫోన్‌లో సుహాస్‌ను బెదిరించిన ఆడియో ఫోన్ కాల్ రికార్డు వైరల్‌గా మారిపోయింది.

వీరభద్ర గోశాల ఆధ్వర్యంలో గోవుల పంపిణీ

తుంగతుర్తి, మార్చి 5, ప్రభాతవార్త:

రామన్నగూడెం గ్రామపంచాయితీ పరిధిలో ఆదివారం తెలంగాణ గోశాల పెడరేషన్ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ 10 మంది రైతులకు 20 లేగదూడలు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతులు గోవులను పెంచడం వలన వాటి నుంచి వచ్చే మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడి పొందవచ్చు అదేవిధంగా వేసవికాలంలో రైతులకు గోశాల నిర్వహణకు ప్రభుత్వం అందించాలని కోరారు. ఈ విధానాన్ని బట్ట తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాములునాయక్, కాంతమ్మ, గోశాల ప్రతినిధులు నవీన్, కిరణ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఆలేరు, మార్చి 5, ప్రభాతవార్త:

ఈ నెల 8వ తేదీన ఇండోర్ స్టేడియంలో జరిగే మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలేరు మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి, బీఆర్ఎస్ మహిళా పట్టణ అధ్యక్షులు సీసా మహేశ్వరి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఆకాంక్షించారు. అన్ని రంగాల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడంలో ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. అనంతరం మహిళా దినోత్సవం రోజున ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమంలో ఇతర కల్చరల్ ప్రోగ్రామ్స్‌లో మహిళల పెద్ద ఎత్తున పాల్గొని మహిళా దినోత్సవంను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాదవి ఆలేటి అరుణ, బెల్దే లక్ష్మీ, జనగాం నందిని, లావణ్య, చింతకింది నిర్మల, ఐలి మంజుల, పప్పు వనజ, అండాలు, కీర్తి మానస, చెన్నోజు శ్రావణి, వాణి తదితరులు పాల్గొన్నారు.

6 ఇసుక ట్రాక్టర్లు సీజ్: సిఐ రాఘవేంద్ర

మిర్యాలగూడ క్రైం, మార్చి 5 ప్రభాతవార్త

అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న 6 ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు ఒన్‌టౌన్ సిఐ రాఘవేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అదివారం తెల్లవారుజామున వేములపల్లి మండలం రావులపెంట వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా మిర్యాలగూడకు ఇసుక తరలిస్తుండగా తడకమళ్ల క్రాస్ వద్ద ట్రాక్టర్లను పట్టుకొని ఒన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. ట్రాక్టర్ల యాజమానుల, డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. అయన వెంట ఎస్ఐ శివతేజలున్నారు.

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారు

పందిరి నాగిరెడ్డి

మోత్కె, మార్చి 5, ప్రభాతవార్త:

అమ్మ జన్మనిస్తే వైద్యులు పునర్జన్మనిస్తారని, ప్రతి వైద్యుడు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలు అందించి పేదలకు అండగా నిలవాలని పందిరి ఫౌండేషన్ చైర్మన్, పందిరి నాగిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని ఉర్లుగొండ గ్రామంలో సంకల్ప సీ స్టార్ హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంపును ఆదివారం ఆయన ప్రారంభించారు. గ్రామంలో బీపీ, షుగర్, ఈసీజీ, రక్త పరీక్షలు, నరాల నొప్పులతో బాధపడేవారితో పాటు తదితర సమస్యలతో బాధపడుతున్న 400 మందికి పరీక్షలు చేశారు. అనంతరం వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మెడికల్ క్యాంపు నిర్వహించి ఎంతో ఖర్చుతో కూడుకున్న వైద్యం పేదలకు ఉచితంగా పౌండేషన్ ద్వారా చేయించడం ఆనందాన్ని స్తుందని చెప్పారు. పదిమందికి సేవా దృక్పథంతో సాయం అందించినప్పుడే మనసు ప్రశాంతంగా ఉంటుందని, ప్రతి ఒక్కరు సేవాగుణాన్ని అలవర్చు కోవాలని సూచించారు. ఇప్పటికైనా పాలకులు ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి అనిత, ఉపసర్పంచ్ వెంకన్న, డాక్టర్లు అనిల్‌రెడ్డి, తేజ రెడ్డి, గంగరాజు, చైతన్య, కొండపల్లి లక్ష్మీనరసింహారెడ్డి, శేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ పులి ఈదయ్య, వెంకటరమణ, రామ్మూర్తి, వార్డు మెంబర్స్ పోగుల రమేష్, కలగాని నర్సయ్య, మొక్క వెంకన్న, కలగాని గణేష్, పులి సైదులు,

కోటయ్య, అలీ సాబ్, లక్ష్మీ నారాయణ, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పునర్ వైభావానికి కృషి చెయ్యాలి

పెన్‌పహాడ్, మార్చి 5, ప్రభాతవార్త:

మండలంలో తెలుగుదేశం పార్టీ పునర్ వైభావానికి ప్రతి కార్యకర్త కృషి చేయ్యాలని తెలంగాణ తెలుగుదేశం మండల అధ్యక్షులు శెట్టిపల్లి సైదులు, ప్రధాన కార్యదర్శి రాయిరాల అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ బలోపేతం చెయ్యడం కోసం భారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గత 8 సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చెయ్యడంలో విఫలమైనదని ఆరోపించారు. టీడీపీ హాయంలోనే అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు ఇంజమూరి శ్రీను, ఉపాధ్యక్షులు షేక్ అలీ, మలన్న, గోపయ్య, సైదులు, గోవిందరాజు, రామస్వామి, శ్రీను, హుస్సేన్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రీతి మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలి

మిర్యాలగూడ అర్బన్, మార్చి 5 ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలోని కేఎంసి మెడికల్ కళాశాలలో పిజి ప్రథమ సంవత్సరం చదువుతున్న ప్రీతిది హత్య అని పలు కుల సంఘాలు అరోపించాయి. అదివారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ప్రీతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రీతి మృతికి కారకులైన నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు దశరథనాయక్, మురళి, వెంకటయ్య, రవినాయక్, వినోద్‌నాయక్, మంజునాయక్, సుభాషిరెడ్డి, బిక్షంగౌడ్, బంటు కిషన్, కార్తీక్, సైదానాయక్‌లున్నారు.

సూర్య క్షేత్రంలో మహాసౌర యాగం

అర్వపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తిమ్మాపురం శివారులో అఖండ జ్యోతి స్వరూప శ్రీ సూర్యనారాయణ దేవాలయంలో ఆదివారం మహాసౌరయాగం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున స్వామివారికి అభిషేకం, అర్చన అలంకరణ, నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. క్షేత్ర వ్యవస్థాపకులు కాకులారపు జనార్దన్‌రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

శ్రీ తిరుమలనాథ స్వామి వారి వార్షికోత్సవ ఉత్సవాలకు హాజరైన జిల్లా ఎంపిపి ఫోరం అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మార్చి 5, ప్రభాతవార్త:

గుర్రంపోడ్ మండలం లక్ష్మిదేవిగూడెం మరియు కోయిగూరోని బావి/ ఆరెగూడెం గ్రామపంచాయితిలో శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ కమిటి మరియు గ్రామాల సర్పంచులు ఎంపిటిసి ఆహ్వానం మేరకు ఈరోజు మంచికంటి వెంకటేశ్వర్లు స్వామివారి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆరగూడెం గ్రామస్థులు దైద మోహన్‌రెడ్డి సొంత డబ్బులతో స్వామివారి గుట్టపైన సుమారు నాలుగు లక్షల రూపాయలతో నిర్మించిన గదులను కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేశారు. గదులు నిర్మాణం చేసినందుకు ఎంపిపి చేతుల మీదుగా మోహన్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లని తిరుమల స్వామి గుట్టపైకి రోడ్డు నిర్మాణం చేయాలని భక్తులు కోరారు. వారు మాట్లాడుతూ శాసనసభ్యులు నోముల భగత్‌కుమార్ దృష్టికి తీసుకెళ్ళి తప్పకుండా రోడ్డు సాంక్షన్ చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆవుల వెంకన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవిముదిరాజ్, యువజన మండల అధ్యక్షులు కుప్ప పృద్వీరాజ్, స్థానిక సర్పంచ్‌లు సల్వాది నగేష్, మామిడి అశోక్, ఎంపిటిసి పురం హేమలత వేణు, మేడి వెంకన్న, మేడి లింగయ్య, ఆవుల కుమార్, ఉప సర్పంచ్ ఆగయా, గ్రామ అధ్యక్షులు లింగయ్య, మామిడి సుధాకర్, బొజ్జ ధనంజయ, వంగూరి ప్రశాంత్, జక్కుల జానీ, పొగాకు నగేష్, రాంబాబు, గ్రామస్తులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలంటూ బాధితుల అందోళన

మిర్యాలగూడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

పూర్తి యాజమాన్య, అనుభవ హకు గల ఇంటి స్థలాన్ని అక్రమించుకునేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నం చేస్తున్నారని, దానిపై అధికారులు తక్షణమే స్పందించి న్యాయం చేయాలని బాధిత కుటుంబం అదివారం అందోళన చేపట్టారు. బాధితురాలు సరికొండ కృష్ణవేణి తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ పట్టణంలోని రవీంద్రనగర్‌కాలనీలోని సర్వే నెంబ: 211లో గల స్థలానికి సంబంధించిన తమకు పూర్తి హకు గలు ఉన్నాయని, అట్టి స్థలాన్ని పట్టణానికి చెందిన కొందరు రాజకీయ వతి త్తళ్లతో అక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని, అ స్థలంపై న్యాయస్థానాన్ని అశ్రమించి ఇంజెక్షన్ అర్డర్ తీసుకున్నట్లు తెలిపారు. స్థలం అక్రమణకు పాల్పడే వారిపై సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నారు. తమ స్థలాన్ని అక్రమించుకునేందుకు ఉదేశ్యపూర్వకంగా కొంతమంది మమ్ములను బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడంతో పాటు కోర్టు ఉత్తర్వులను లెక్క చేయకుండా తమపై దౌర్జన్యం చేస్తున్నారన్నారు. అమె వెంట సరికొండ రామకృష్ణరాజు,

విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని ఎ.పి.లింగోటం గ్రామ పంచాయితీ పరిధిలో గల హాసిని ఎస్టేట్స్ వారి వాసవి శాండల్ కౌంటీ లో శ్రీ గోగులమ్మ అమ్మవారి విగ్రహ మరియు ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన మహోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రార ంభమయ్యాయి.ఈ నెల 5 నుండి 9 వరకు ఉత్సవాలు జరుగుతాయి కావున గ్రామస్థులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులకు పాత్రులు కావాలని హాసిని ఎస్టేట్స్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ కుంచారపు నవీన రవి దంపతులు కోరారు.ఎస్టేట్ భూమి పూజ సమయంలో పురానత విగ్రహాలు బయపటపడడంతో పురాతన ఆలయాన్ని కూల్చి దాని స్థానంలో నూతన ఆలయాన్ని నిర్మించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తున్నారు.కార్యక్రమాలలో భాగంగా ప్రతిరోజు హోమాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.ప్రతి రోజు అన్నప్రసాద వితరణ, 9వ తేదీన ధ్వజస్థంభ ప్రతిష్ఠాపన, విగ్రహప్రతిష్ఠాపన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని నల్లగొండ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యలు అన్నారు.ఆదివారం మండలంలోని దాసరి గూడెం గ్రామంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.20లక్షల వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేసి మాట్లాడారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి,మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కొండూరు శంకర్ గౌడ్, సర్పంచ్ ఉప్పల అనంత లక్ష్మీ రాంరెడ్డి, ఉపసర్పంచ్ శంకర్, పార్టీ సీనియర్ నాయకులు మాజి పిఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, రేగట్టె నారాయణ రెడ్డి, వార్డు సభ్యులు , శాపల్లి సర్పంచ్ కర్నాటి ఉపేందర్, యల్లారెడ్డిగూడెం సర్పంచ్ మేడి పుష్పలత శంకర్, దాసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రామమందిరానికి విరాళం

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త , కష్టేఫలి అని నమ్మిన వ్యక్తి మండలంలోని వివిధ దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్న అద్దంకి కృష్ణ మాచార్యులు తన పుట్టినరోజు సందర్భంగా అయోధ్య శ్రీ రామాలయ నిర్మాణానికి రూ.56,116/-లు విరాళం అందజేయడం ఎంతో సంతో షకరమని ,ఆయన నిండు నూరేళ్ళు ఆనందోత్సా హాలతో , సుఖ సంతో షాలతో ఆరోగ్యంగా జీవించాలని , శ్రీరామ చంద్రుడు, వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో వర్ధిల్లాలని అయోధ్య శ్రీరామ కరసేవక్ డా॥పాల్వాయి భాస్కర్ రావు కోరారు.

పగిడిమర్రికి వైద్యసేవ సామ్రాట్ బిరుదు

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా ఆర్ఎంపి అసోసియేషన్ కోశాధికారి పగిడిమర్రి గోవర్ధనాచారి కి సర్ సి.వి.రామన్ (రుద్రాక్ష వైభోగం) సేవా సాంస్కృతిక సంస్థ వారు వైద్య సేవా సామ్రాట్ బిరుదును అందజేసి సత్కరించడంపట్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు డా॥పాల్వాయి భాస్కర్ రావు శుభాకాంక్షలు, శుభాశీస్సులు తెలిపారు.

కళాకారులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలి

-తెలంగాణ ప్రజానాట్యమండలి

జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

ఆత్మకూర్ మండల కేంద్రంలోని తెలంగాణ ప్రజానాట్యమండలి శ్రీ రేణుక ఎల్లమ్మ కోలాట బృందం సమావేశం నిర్వహించారు. అధ్యక్షురాలు ధూపెల్లి సరిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ పాల్గొని, మాట్లాడుతూ.. ఆత్మకూరులో ఉన్న కళాకారులకు ఏ విధంగా వృద్ధాప్యంలో ఉన్న కళాకారులందరికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కలిపి రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని, యాదగిరిగుట్టపై జరిగే బ్రహ్మోత్సవాలకు కళాకారులకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా కళాకారులందరికీ ప్రదర్శనకి వెళ్లే బస్సు పాసులు, రైలు పాసులు ఇవ్వాలని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇంటి స్థలాలు ఇవ్వాలని అన్నారు. కోలాటం నూతన కమిటీ వేశారు. అధ్యక్షులు సరిత, ప్రధాన కార్యదర్శి గట్టి రాజమణి, ఉపాధ్యక్షులు మణెమ్మ, సహాయ కార్యదర్శి గంధమాల పద్మ, కోశాధికారి గట్టి లక్ష్మి, ఆర్గనైజర్ సెక్రెటరీ కందుకూరి రేణుక, గౌరవాధ్యక్షులు వేముల భాగ్యమ్మ, సహ కార్యదర్శి కన్నమాల భాగ్యమ్మ, కమిటీ సభ్యులు బద్దుల రాజమణి, బద్దుల అనిత, బండ కృష్ణమ్మ, కదిరే లలిత, లత, వేముల లక్ష్మి, నల్ల అందాలు, కదిరే ఇందిరా, వేముల మారమ్మ, దుప్పల్లి రామనర్సమ్మ, బత్తుల శ్రావణిలను కమిటీ ఎన్నుకున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : డాక్టర్ ప్రవీణ్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మహిళలు సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జెడ్పిటీసీ శ్రీరాములు జ్యోతి పాల్గొని మాట్లాడుతూ.. మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని, సృష్టికి మూలం ఆడవారని, స్త్రీ లేనిదే సృష్టి లేదని, స్త్రీ విలువలను ప్రతి ఒక్కరు తెలుసుకొని బాధ్యతాయుతంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎంపీటీసీ పెండెల భారతమ్మ, పిఏసిఎస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల నాయకులు శ్రీరాములు అయోధ్య, మందుల కిరణ్, గజ్జెల్లి రవి, అరవిందు, శంకర్, పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ మారెమ్మ దేవి వార్షికోత్సవాలు

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మొరిపిరాల గ్రామంలో గల మారెమ్మదేవి వార్సికోత్సవం పాలెం మనోహశర్మ ఆధ్వర్యంలో ఆదివారం పుట్టకమ్మటం, అమ్మవారి కళ్యాణ వేడుకలు, ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామ తిర్మల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, వార్డు మెంబర్ ముద్దసాని లక్ష్మీనారాయణ, గ్రామ పెద్దలు కొత్తపల్లి మారయ్య, బద్దం ఇంద్రారెడ్డి, సామ పద్మారెడ్డి, సామ వెంకటిరెడ్డి, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని మండలంలోని చిప్పలపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం నందు ప్రారంభించబడుతుందని అందరూ ఈ అవకాశాన్ని సద్వి నియోగ పరుచుకోవాలని అక్కెనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారి కోరారు.

ఈనెల 10న అన్ని మండల కేంద్రాల్లో రైతు దీక్షలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ పార్టీ పిలుపుమేరకు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కిసాన్ మోర్చా సమావేశం ఆదివారం లక్ష్మి నరసింహస్వామి యాదగిరిగుట్ట సన్నిధిలో జిల్లా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. రూ.లక్ష రుణమాఫీ వడ్డితో సహా మాఫీ చేయాలని, రైతులకు నష్టం కలిగిస్తున్న ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి, ఉచిత 24 గంటల కరెంటు అందివ్వాలని, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టి ఫసల్ భీమా యోజన పథకాన్ని అమలు చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈనెల 10వ తేదీ శుక్రవారం రోజు అన్ని మండల కేంద్రాల్లో వందల మందితో రైతు దీక్ష చేయాలని ప్రకటించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య, గుంటుపల్లి సత్యనారాయణ, ఫకీర్ రాజేందర్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బోరెడ్డి పురుషోత్తంరెడ్డి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు గుండా నరసింహులు, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మంద నరసింహ, సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి చిలుకుని మల్లేష్, జిల్లా కార్యదర్శి బొల్లు నరసింహయాదవ్, చౌటుప్పల్ పట్టణ కిసాన్ మోర్చా అధ్యక్షులు బండారు మహేందర్‌రెడ్డి, చౌటుప్పల్ కిసాన్ మోర్చా రూరల్ ప్రధాన కార్యదర్శి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

బహుపేటలో దుర్గమ్మ విగ్రహం ప్రతిష్ఠ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో దుర్గమ్మ పండుగ(విగ్రహ ప్రతిష్ఠ) ఉత్సవాల్లో ఆదివారం ముఖ్యఅతిథిగా భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌తో కలసి బిజెపి రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎంపిపి చీర శ్రీశైలం, ఆలేరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ చిరిగే శ్రీనివాస్, యాదగిరిగుట్ట మండల బిజెపి అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ నాయకులు కామిటికారి కృష్ణ, తునికి దశరథ, కిషన్ నాయక్, సముద్రల శ్రీనివాస్, బిజెపి నాయకురాలు, సముద్రల కల్పన, బిజెవైఎం నాయకులు దయ్యాల కుమార స్వామి, బిజెపి నాయకులు గజం సంతోష్‌కుమార్, ఆరెపోశెట్టి గౌడ్, భాస్కర్‌రాజు, పంజాల మణికాంత్, లోడె నవీన్, ఉష్కకాగుల నాగరాజు గౌడ్, సుదగాని కరుణాకర్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట దుర్గాదేవి పండుగలో పాల్గొన్న గొంగిడి సునీత

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలో జరుగుతున్న దుర్గామాత పండుగలో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరిగౌడ్, సర్పంచ్ అడెపు ఈశ్వర్మ, శ్రీశైలం, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, రైతు సమన్వయా సమితి మండల శాఖ అధ్యక్షుడు గౌటే లక్ష్మణ్, రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఆర్ఎస్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సుట్టు తిరుమలేష, గ్రామశాఖ అధ్యక్షులు బెదిరే వీరేశం, గ్రామ పెద్దలు, ప్రముఖులు పాల్గొన్నారు.

రాజాపేటలో సామూహిక వన భోజనాలు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలో దుర్గమ్మ జాతర సందర్భంగా ఆదివారం పూజలు చేసి సామూహికంగా వన భోజనాలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీవారు, పెద్దలు, నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు.

వీధికుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులకు తీవ్ర గాయాలు

చింతపల్లి,మార్చి5, ప్రభాతవార్త:

వీధిపిచ్చికుక్కల దాడిలో ముగ్గురు చిన్నారులు తీవ్రంగా గాయపడిన సంఘటన చింతపల్లిలో మండలంలో చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల జరుపుల తండాలలో వీధిలోని పిచ్చికుక్క స్వైరవిహారం చేస్తూ ముగ్గురు చిన్నారులను వెంబడించి చర్మం ఊడేలా శరీరభాగాలను గాయపరిచిందని తెలిపారు.తీవ్ర గాయాలతో రక్త స్రావమై చిన్నారుల ఆక్రందనలు తండాలోని ప్రజలను కలచివేసింది. 5సంవత్స రాల వయసుగల జర్పుల ఆనంద్, జర్పుల భరత్, జర్పులవిష్ణువర్ధన్ ఆదివారం వీధులలో ఆడుకంటుండగా పిచ్చికుక్క ఒక్కసారిగా వారిని వెంబడించి ో చిన్నారుల చర్మం ఊడిపోయేలా కరవడంతో వారి బాధ వర్ణనాతీతం అయ్యింది. చూసేవారి మనసు కలిచివేసింది.తండా ప్రజలు చిన్నారులను హుటాహుటిన చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యంకోపం హైద్రాబాద్‌కు తరలించినట్లు సమాచారం.

మాలమహానాడు మండలస్థాయి కమిటిల ఏర్పాటు

..... యేకుల సురేష్

కొండమల్లేపల్లి,మార్చి5, ప్రభాతవార్త:

దేవరకొండ డివిజన్ పరిధిలో మాలలను ఐక్యం చేసూనత మాల మహానాడును బలోపేతం చేస్తూ అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లేందుకు నూతన కమిటిలను ఏర్పాటు చేస్తున్నామని మాల మహానాడు దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు ఏకుల సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. డివిజన్‌లోని మండల నూతన కమిటిల ఎన్నికల తేదీలను ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. మార్చి 6న నేరేడుగొమ్ము మండలం, 7న దేవరకొండ, కొండమల్లేపల్లి మండలాలు,9న నాంపల్లి, 10న చందంపేట, 11న డిండిమండల కమిటిలు ఆయా మండలాలల ప్రధాన కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.దేవరకొండ డివిజన్‌లోని అన్ని గ్రామాల మాలలు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

అచీవర్స్ పాఠశాలలో ఘనంగా ఫ్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ వేడుకలు

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాత వార్త

స్థానిక కోతిరాంపూర్‌లోని అచీవర్స్ ఆక్టీవ్ పాఠశాలలో ఫ్రీప్రైమరీ విద్యార్థినీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి, కే వేణుగోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సిహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఫ్రీప్రైమరి నుండి ప్రైమరీ విద్యార్థులు ప్రమోట్ అవుతున్న సందర్భంలో ఫ్రీప్రైమరి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ గ్రాడ్యుయేషన్ డేను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. దీని ద్వారా విద్యార్థులు చదువుతో బాటు ఇతర రంగాలలో అసక్తిని పెంపొందించుటకు దోహద పడు తుందని తెలియజేశారు. ప్రిన్సిపాల్ సిహెచ్ పల్లవి మాట్లా డుతూ విద్యార్థులు చిన్నతనం నుండి చదువుపై ఆసక్తిని పెంపొంది ంచుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదిగి సమా జంతో బాటు అభివృద్ధి చెందా లని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి కే వేణుగోపాల్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

... బిసి పొలిటికల్ యువజన జెఏసి డిమాండ్

దేవరకొండ, మార్చి5, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ చెరుకుసుదాకర్ కుమారుడు డాక్టర్ సుహాన్‌కు ఫోన్ చేసి బెదిరిస్తూ తీవ్ర పదజాలం ఉపయోగించిన భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని బిసి పొలిటికల్ యువజన జెఏసి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చింతపల్లి సతీష్‌గౌడ్ డిమాండ్ చేశారు. అగ్రకుల,డబ్బు అహంతో వెంకట్‌రెడ్డి తెలంగాణ ఉద్యమకారుడు , పిసిసి ఉపాధ్యక్షుడు చెరుకు సుదాకర్‌ను బెదిరించడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దీనిని దళిత , బహుజన తెలంగాణ ఉద్యమకారులంతా తీవ్రంగా ఖండిం చాలన్నారు.

పతకాల జోరు కొనసాగించి కస్తూరిబా

విద్యార్థులు అభినందించిన అధ్యాపక బృందం

గుండాల ప్రభాతవార్త:

ఆత్మకూర్(ఎం) మండల కేంద్రంలోని జెఎఎస్ గార్డెన్‌లో విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సౌత్ ఇండియా మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్ షిప్ 2023 పోటీల్లో కేజీబీవీ గుండాల పాఠశాల విద్యార్థినులు పతకాల జోరు కొనసాగించారు. 7గురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్, 12 మంది సిల్వర్ మెడల్స్, 9 మంది బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించారు.

ఉపాధ్యాయుడికి విశిష్ట సేవా పురస్కారం

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు సంపతి రమేష్ సేవా పుర స్కారాన్ని అందుకున్నారు. కరీం నగర్‌లో ప్రెస్ భవన్‌లో ఆది వారం తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వ ర్యంలో ఈ నెల 8న జరిగే అంత ర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకొని సంపతి రమేష్‌కు విశిష్ట సేవా పురస్కారాన్ని అందించారు. జనవిజ్ఞాన వేదిక అనే సైన్స్ సంస్థ ద్వారా మహిళ, బాలిక సమస్యలపై జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా విద్య, ఆరోగ్యం తదితర సమస్యలపై అవగాహన కల్పిస్తూ శాస్త్రీయ పరిష్కారాన్ని చూపడానికి విశేషంగా కృషిచేసినందుకు రమేష్‌కుగాను తెలంగాణ సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో జడ్పీ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, సంఘం రాష్ట్ర బాధ్యులు రావుల రాజేశం, నోముల శ్రీనివాస్‌రెడ్డి, అన్నవరం దేవేందర్, కామెడీ సతీష్‌రెడ్డి చేతులమీదుగా విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

నార్కట్‌పల్లి,మార్చి 5 ప్రభాతవార్త

నికరేకల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను పరిష్కరచడానికి నిధులు కేటా యించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కోరారు.శనివారం ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న ఆయన నియోజకవర్గంలోని పలు పెండింగ్ సమస్యలను ముఖ్యమంత్రికి ఎమ్మెల్యే వివరించగా సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు కేటాయించాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్టు సమాచారం.

పట్టణంలో పలువురిని పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణ 12వ వార్డుకు చెందిన మామిడి భాస్కర్ ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబాన్ని,నక్క లక్ష్మి,అదరవేని మల్లయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.వార్డుకి చెందిన నక్క మురళి అనారోగ్యంతో ఉండగా పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.

శ్రీ లక్ష్మి నరసింహస్వామి దర్శించుకున్న రవీంధర్‌రెడ్డి

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం చల్‌గల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ముదిగంటి రవీంధర్ రెడ్డి-ఉమ దంపతులు స్వామి వారిని దర్శనం చేసుకున్నారు.అనంతరం అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.వారితో మొర్రి విజయ్,ఇత్తడి రాజారెడ్డి,బుర్ర ప్రమోద్,సతీష్,తదితరులు ఉన్నారు.

నిరుపేద యువతీ వివాహానికి పెళ్లి బట్టల అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సెలవేని నరసవ్వ భూమయ్యల రెండవ కుమార్తె లక్ష్మికి ఈనెల 9న వివాహం నిశ్చయం కాగా, పెళ్ళి కార్యక్రమానికి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న సోషల్ మీడియాలో రావడంతో పలువురు దాతలు స్పందించారు. ఈ మేరకు ఆదివారం మల్యాల కు చెందిన ఆధ్యాత్మికవేత్త ఫారెస్ట్ అధికారి మిట్టపల్లి లక్ష్మినారాయణ – భారతిలు యువతి వివాహానికి తమ వంతు సాయంగా పెళ్ళి కూతురుకు రూ. 5వేలు విలువ చేసే పట్టుచీరతో పాటు ఇతర బట్టలను కుటుంబ సభ్యులకు అందజేశారు. యువతీ వివాహానికి తమ వంతు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కూడా లక్ష్మినారాయణ ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నిరుపేద యువతీ వివాహానికి పెళ్లి బట్టల అందజేత

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సెలవేని నరసవ్వ భూమయ్యల రెండవ కుమార్తె లక్ష్మికి ఈనెల 9న వివాహం నిశ్చయం కాగా, పెళ్ళి కార్యక్రమానికి కుటుంబం ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారన్న సోషల్ మీడియాలో రావడంతో పలువురు దాతలు స్పందించారు. ఈ మేరకు ఆదివారం మల్యాల కు చెందిన ఆధ్యాత్మికవేత్త ఫారెస్ట్ అధికారి మిట్టపల్లి లక్ష్మినారాయణ - భారతిలు యువతి వివాహానికి తమ వంతు సాయంగా పెళ్ళి కూతురుకు రూ. 5వేలు విలువ చేసే పట్టుచీరతో పాటు ఇతర బట్టలను కుటుంబ సభ్యులకు అందజేశారు. యువతీ వివాహానికి తమ వంతు సహాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని కూడా లక్ష్మినారాయణ ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

లొంకకేసారం సర్పంచ్‌ని పరామర్శించి

బిజేపి నేత సునీల్

రామగిరి, మార్చి05, ప్రభాతవార్త

మండలంలోని లొక్కకేసారం సర్పంచ్ ఎండీ మంజూరు సతీమణి సలేహబేగం గత వారంరోజుల క్రితం గుండెపోటుతో మరణించింది తెలిసిన విషయమే. ఈక్రమంలో ఆదివారం సాయంత్రం లొక్కకేసారం సర్పంచ్ ఇంటికి వెళ్ళి బిజేపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి ఎండీ మంజూరును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా సర్పంచ్ సతీమణి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించిన ఆయన వారి కుటుంబంకు సానూభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్, తొట్ల రాజు, శ్రీకాంత్, తదితరులున్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నారాసింహేష్టి యాగం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 37వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఆదివారం నారాసింహేష్టి యాగం నిర్వహించారు. యాగశాలలో స్థానాచార్యులు శ్రీమాన్ గోపర్ణనగిరి జగన్నాథచార్యులు నిర్వహణలో శాస్త్రోక్తంగా ఈ యాగాన్ని చేపట్టారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ సవితా దంపతులు యాగంలో కూర్చుకున్నారు. ఈ యాగంలో యైటింక్లయిన్‌కాలనీ, పోతకాలనీకి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం సమన్వయంతో కృషిచేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త :

మండలంలోని వివిధ గ్రామాలలో గల సమస్యల పరిష్కారం కోసం అధి కారులు, ప్రజాప్రతినిధులు సమ న్వయంతో కృషిచేయాలని ఎంపీపీ చిట్టి బాబు అన్నారు. ధర్మపురి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ఎంపిపి చిట్టిబాబు అధ్యక్షత వహించగా, జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశానికి సభ్యులు కొంతమందే హాజరు కావడంతో సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. అధికారులు ఆయా శాఖలకు సంబంధించి ఎజెండా కాపీని సభ్యుల ముందు చదివి వినిపించారు. విద్యాశాఖకు సంబంధించి ఎంఈవో భూమయ్య ఎజెండా కాపీ చదివి వినిపించగా రామయ్యపల్లె సర్పంచి మెడపట్ల సుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను కొందరు పీజీ పూర్తికాని ఉపాధ్యాయులు ఉన్నత క్లాసులకు బోధిస్తున్నారని, ఉన్నత క్లాసు విద్యార్థులకు పీజీ పూర్తయిన ఉపాధ్యాయులతో బోధన జరిగేలా చూడాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వైస్ ఎంపీపీ గడ్డం మహిపాల్ అక్కపల్లి చెరువు ఆయకట్టు కింద ఉన్న కొందరు రైతులు నీటి సమస్యతో సాగు చేసుకోవడం లేదని, ప్రతీ సంవత్సరం నీరు సాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఆదివారం సమావేశం నిర్వహించడంతో సర్పంచులతో పాటు ఎంపీటీసీ సభ్యులు తక్కువ మంది హాజరు అయ్యారు.

నమావేశానికి ఇరువురు శాఖల అధికారులు గైర్హాజరు.....

మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అబ్కారీశాఖ అధి కారులు, ట్రాన్స్‌కో అధికారులు గైర్హాజరు కావడంతో సమావేశం అనంతరం కొందరు సభ్యులు అసహనం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి అబ్కారీశాఖ అధికారులు ఎప్పుడూ హాజరు కావడం లేదని ఉన్న సభ్యులు చర్చించుకున్నారు. ఇరువురు శాఖల అధికారుల గైర్హాజరుపై ఎంపిడివో ప్రవీణ్ కుమార్‌ను ప్రశ్నించగా రెండు శాఖల అధికారులు హాజరు కాని విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్మిపూర్ శాలివాహన కుమ్మర సంఘం

అధ్యక్షునిగా మద్దికుంట గంగరాజం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం లక్ష్మిపూర్ గ్రామంలో ఆదివారం శాలివాహన కుమ్మర సంఘం సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడిపెల్లి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మద్దికుంట గంగరాజం, ప్రధాన కార్యదర్శి మద్దికుంట రవి, ఉపాధ్యాక్షుడు సిరికొండ లచ్చయ్య, కోశాధికారి మద్దికుంట తిరుపతి, సిరికొండ శేఖర్, మద్దికుంట రాజం, సిరికొండ జనార్దన్, చిలివేరి శంకరయ్య, సిరికొండ కావ్యశ్రీ, మద్దికుంట సునీతలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మామిడిపెల్లి కృష్ణ మాట్లాడుతూ కుమ్మర్లు అన్ని అవకాశాలు వినియోగించుకోవాలని దిశా నిర్దేశం చేసినారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మండల అధ్యక్షులు సిరికొండ రాజన్న, జిల్లా నాయకులు రమేష్, తిరుపతి, శేఖర్, గంగాధర్, నరేష్, లక్ష్మణ్ గ్రామంలోని కుమ్మరులు పాల్గొన్నారు.

ఖేలో ఇండియా కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ

జమ్మికుంట, ప్రభాత వార్త:

భారత ప్రధాని మోడీ ఇచ్చిన పిలుపు మేరకు ఖేలో ఇండియా లో భాగంగా ఆదివారం కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని హుజురాబాద్ అసెంబ్లీలో ఖేలో ఇండియా కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లెం వాసుదేవ రెడ్డి, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, చెన్న మాధవ నేని నరసింహ రాజు, హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, ఇల్లందకుంట మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, శీలం శ్రీనివాస్, ఆకుల రాజేందర్, పల్లపు రవి, దొంతుల రాజ్ కుమార్, శ్రీనివాస్, అప్పం మధు యాదవ్, మోతే స్వామి, ఇటుకల స్వరూప, బల్సుకురి రాజేష్, మైపాల్, మోడెం రాజు, ఎండి. రంజాన్, తిరుపతి రెడ్డి, కైలాష్ కోటి గణేష్ , గర్రెపల్లి నిరూప రాణి, ముకుదం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చేతన ఆత్మీయ గెట్ టు గెదర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలోని స్థానిక మిషన్ కాంపౌండ్‌లో గల చేతన హైస్కూల్ 2011-12 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆ బ్యాచ్‌కి సంబంధించిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు వేసుకొని వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు తిరుపతి, జగన్, ఉపాధ్యాయులు రవీందర్, శ్రీనివాస్, జమీర్, జలపతి, శ్రీధర్, వినయ్, శ్రీనివాస్, ప్రదీప్‌కు మార్‌తో పాటుగా ఆ బ్యాచ్ చెందిన విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సుకు మాజీ ఎంపి వివేక్, సురేష్ రెడ్డిలను ఆహ్వానించిన గుండేటి

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలం సుల్తానాబాద్ పట్టణంలో ఈనెల 12న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యొక్క కరపత్రాలను తెలంగాణ ఉద్యమకారులు, మాజీ పార్లమెంట్ సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి, గొట్టుముక్కల సురేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కరపత్రం అందించి సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆహ్వానించారు. ఐలయ్యతో పాటు కారంగుల శ్రీనివాస్, కూకట్ల నాగరాజు లు ఉన్నారు.

మహిళా సాధికారతపై మహిళలతో ప్రత్యేక సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పర్యటిస్తున్న ట్రైన్ ఐఎస్ఎస్ ఆఫీసర్స్ ఆదివారం గ్రామంలో పర్యటించి గ్రామ అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంభనం పై పావుల వడ్డీ రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం పై మహిళా సంఘాలు గ్రూపులతో మాట్లాడి తెలుసుకున్నారు. వీరి వెంట సర్పంచి వెంకటేశ్వరరావు, అనిల్‌రెడ్డి, సీసీ జ్యోతిలు ఉన్నారు.

అవినీతి, అక్రమాలు చేయడంలో దేశంలోనే అగ్రగామిగా బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యే

- మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతి, అక్రమాలు చేయడంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నారని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలతో మాట్లాడుతూ గ్యాస్, ఇంధన ధరలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశాలు కాదని, సంబంధిత ఆయిల్ కంపెనీలు ప్రతీ నెలకు ఒకసారి గ్యాస్ ధరలను నిర్దేశిస్తాయని స్పష్టం చేశారు. గ్యాస్ ధర రూ.50 పెరిగితే గగ్గోలు పెడుతున్న బ ఇఆర్ఎస్ నేతలు కెసిఆర్ అసమర్థ పాలన కారణంగా పెరిగిన కరెంట్, బస్, లిక్కర్, రిజిస్ట్రేషన్, నిత్యవసర తదితర ధరల గురించి కూడా ఆందోళన చెప్పాలని ఎద్దేశ చేశారు. విద్య పేరుతో స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి వ్యాపారం చేస్తున్నారని, విద్యార్థుల నుంచి నిబంధనలకు విరుద్ధంగా పెద్ద మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాడని ఆరోపించారు. ఏఏ విద్యార్థి నుంచి ఎంత మొత్తం ఫీజుల పేరుతో దోచుకుంటున్నాడో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ధర పెరిగిందని నెత్తిన గ్యాస్ బండ ఎత్తుకున్న ఎమ్మెల్యే, ఈ ఏడాది పెంచిన ఫీజుల గురించి కూడా మాట్లాడాలని సవాల్ విసిరారు. దైవ కార్యక్రమం కోసం ఒక్క డిజే పెడితేనే కేసులు పోట్టిన పోలీసులకు ఎమ్మెల్సీ భాను ప్రసాద్ అనుమతి లేకుండా పెట్టిన పది డిజెలు కనిపించలేదా అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పర్స సమ్మయ్య, పట్టణ అధ్యక్షుడు కొంతం శ్రీనివాస్ రెడ్డి, నాయకులు రాంసింగ్, వెల్లంపల్లి శ్రీనివాస్, పల్లె సదానందం, జంగ చక్రధర్ రెడ్డి, కాసర్ల జనార్థన్ రెడ్డి, శిలివేరు ఓదెలు, పెండ్యాల కుమార్, శ్రీనివాస్ గౌడ్, ఫహీం, వేణు తదితరులున్నారు.

పల్లెల్లో నాణ్యమైనా కరెంట్ సరఫరాకు కృషి

-సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి

కోనరావుపేట,ప్రభాతవార్త

పల్లెల్లో నాణ్యమైనా కరెంట్ సరఫరాకు కృషి చేస్తామని సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు. ఆదివారం కోనరావుపేట మండలం వట్టిమల్ల గ్రామంలో సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరాను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటల కరెంట్‌ను సరఫరా చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా వ్యవసాయరంగానికి ఉచిత కరెంట్‌ను అందిస్తున్నారని అన్నారు. సెస్ వినియోగదారులకు మెరుగైనా సేవలందించేందుకు సెస్ ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. ఏమైనా కరెంట్ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. వినియోగదారులకు అందుబాటులో ఉంటూ కరెంట్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. మొదటి సారిగా ఎన్నికైనా తర్వాత గ్రామానికి విచ్చేసిన తిరుపతికి స్థానికులు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ రేణుక,బీఆర్ఎస్ నాయకులు, సెస్ అధికారులు పాల్గొన్నారు.

లక్కారం కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

- గ్రామ అధ్యక్షునిగా పంజాల కుమారస్వామి

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం లక్కారం గ్రామ కాంగ్రెస్ కమిటీని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ ఆధ్వర్యంలో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షునిగా పంజాల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా వంగల జగన్మోహన్ రెడ్డిలను ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా గోడ్డేటి హరీష్, ఉపాధ్యక్షులుగా ఏడుమేకల కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ఐతం రాజు, బిసి సెల్ అధ్యక్షునిగా బయ్య సంజీవ్, ఉపాధ్యక్షులుగా జంగ తిరుపతిలను ఎన్నుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షునిగా కాజీపేట పోశం, ఉపాధ్యక్షునిగా మద్దెల సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా జూల రమేష్, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులుగా దొంతరవేణ రమేష్, లక్కారం గ్రామ సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా మాదాసి శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు వాజీద్ పాషా, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, తాళ్లపల్లి బాలయ్య గౌడ్, విష్ణు వర్ధన్ గౌడ్, జంగ మోహన్ రెడ్డి, ఎండి.రజాక్, వీరగోని తిరుపతి గౌడ్, మాదాసి రాజయ్య, గాజనవేన ఓంకార్, దొరి కుమార్, తాళ్లపల్లి నాగరాజు, దొరి శ్రీనివాస్, వెంకటేష్, దశరథం, రాంబాబు, దేవరకొండ నాగేష్, చిలివేరి రాయబోను తదితరులున్నారు.

నిరుపేద ఆడ పిల్లలకు వరం కల్యాణ లక్ష్మి

- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

నిరుపేద ఆడ పిల్లలకు వరం కల్యాణ లక్ష్మి అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో 143 మంది లబ్ధిదారులకు 1,43,16,588 రూపాయల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి బండారి స్రవంతి శ్రీనివాస్, జడ్పిటిసి బండారి రామ్మూర్తి, వైస్ ఎంపిపి రాజయ్య, కౌన్సిలర్‌లు పూదరి చంద్రశేఖర్, లైశెట్టి బిక్షపతి, పైడ పద్మ రవి, కో ఆప్షన్ రహీం, సర్పంచ్‌లు దాతు సదయ్య, కొమ్ము శ్రీనివాస్, తహశీల్దార్ వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్, మండల అధికారులు, మండల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు , ఉప సర్పంచ్‌లు, గ్రామ శాఖ అధ్యక్షులు, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

పిఆర్‌కె డెంటల్ హస్పటల్ ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట మున్సిపల్ పరిధిలో రంజిత్ కుమార్ పిఆర్‌కె డెంటల్ హస్పటల్ ను మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్ది లావణ్య సంపత్, పాతకాల రమేష్, నుతాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ పురుష సమానత్వానికై మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడుదాం

- పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్త్రీ పురుష సమానత్వానికై మహిళా దినోత్సవ స్ఫూర్తితో పోరాడుదామని పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి పిలుపునిచ్చారు. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంతర్గాం టౌన్‌లో ర్యాలీ తీసి మండల కేంద్రంలోని సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు కోడిపుంజుల జ్యోతి, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఐ.క్రిష్ణ మాట్లాడారు. మహిళల పోరాట సూత్రతో అంతర్జాతీయ మహిళా పోరాట దినం ఉద్భవించిందని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలు ఈ నాడు మార్చి 8న అంతర్జాతీయ మహిళా పోరాట దినంగా గుర్తిస్తూ అమలు చేస్తున్నాయని అన్నారు. ఈ సంవత్సరం ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపులో భాగంగా స్త్రీ పురుష సమానత్వంపై పోరాడుదామని, పురుషాధిపత్యాన్ని స్థిరీకరిస్తున్న మనువాదాన్ని తిప్పిక కొడుదామని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై మహిళలు చైతన్యవంతంతో పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. సదస్సులో నాయకురాల్లు డి.బుచ్చక్క, కె.సత్తెక్క, సిహెచ్.మంగ, కె.అమృత, డి.పద్మ, యు.ఉజ్వల, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కొల్లూరి మల్లేష్, మేరుగు చంద్రయ్య, బి.ఆనంద్, యు.నర్సన్న, వేల్పుల సాంబన్న, ఆరుముళ్ల తిరుపతి, సమ్మెట తిరుపతి, టి.రాజకొమురయ్య, బి.సాగర్, మొగిలన్న, అరుణోదయ నాయకులు బతుకుల రాజన్న, అబేద్కేగో, బాణేష్ తదితరులున్నారు.

20 ఏళ్లు గడిచినా నిర్మాణంలో ఉన్న రైతు బజార్‌కు మోక్షం ఎప్పుడు

- సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరిఖని విఠల్‌నగర్‌లో రైతు బజార్, చిల్డ్రన్స్ పార్కులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసూ సిపిఐ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసినప్పటికీని 20 సంవత్సరాలు గడుస్తున్న రైతు బజారు పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. ఆదివారం విఠల్‌నగర్‌లోని రైతు బజారు నిర్మాణ పనులను ఆయన, గోషిక మోహన్, గోవర్ధన్‌తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విఠల్‌నగర్‌లో రైతు బజారు, చిల్డ్రన్స్ పార్కు ఏర్పాటు చేయాలని ఈ ప్రాంత ప్రజల సంతకాలు సేకరించి అప్పటి జిల్లా కలెక్టర్ సునీత డ్రవాకు 2003లో సమర్పించడం జరిగిందని, స్పందించిన కలెక్టర్ ఈ ప్రాంతాన్ని సందర్శించి రైతు బజారు, చిల్డ్రన్స్ పార్కుకు అనువైన ప్రదేశం అని తప్పనిసరిగా నిర్మించాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలిపారు. అప్పటి నుంచి సిపిఐ ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తి చేయాలని అనేక పోరాటాలు చేసినప్పటికీ దాదాపుగా 20 సంవత్సరాలుగా నిర్లక్ష్యంగా నడుస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా రైతు బజార్, చిల్డ్రన్స్ పార్కు, అదేవిధంగా సీనియర్ సిటిజన్ హౌస్, సులభ్ మరుగుదొడ్లను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ నెల 9న ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిని ప్రజలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు టి.రమేష్ కుమార్, ఎర్రల రాజయ్య, మార్కపురి సూర్య తదితరులున్నారు.

ఘనంగా 1991 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అడ్డగూడూరు ప్రభాతవార్త:

అడ్డగూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1990-91 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు 32 సంవత్సరాల తర్వాత అందరూ ఒకే చోట కలవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పూర్వ మిత్ర బృందం అనుకున్నారు. తమ తమ అనుభవానలను స్నేహితులు పంచుకున్నారు. ఒక్కొక్కరు వారి కుటుంబ నేపథ్యం, పిల్లలు, చేస్తున్న పని, చదువుకున్న రోజుల్లో వాళ్ళు చేసిన అల్లర్లు చిలిపిచేతలు, జ్ఞాపకాలను పంచుకున్నారు. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టడానికి శ్రమించిన ప్రతి మిత్రునికి ఒకరికి ఒకరు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. పట్టుదలతో శ్రమను ఓడ్చి ఇంతటి కార్యక్రమాన్ని నిర్వహించడం అందరినీ

ఒకచోట కలవడం సంతోషంగా ఉందని, మహిళలైన అలనాటి స్నేహితురాళ్ళు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మరోసారి స్నేహ బంధాన్ని ఈ ఆత్మీయ సమ్మేళనం ద్వారా రెన్యువల్ చేసుకున్నట్లు అయిందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. సాధకబాధకాలు ఇటీవల వచ్చిన సోషల్ మీడియా వేదిక వాట్సాప్ గ్రూప్ ద్వారా మిత్రుల వివరాలు సేకరించి వాట్సప్ గ్రూపు ద్వారా దొరుకుతుందని ఏ రోజు ఊహించుకోలేదని అలనాటి మిత్రులు చర్చించుకున్నారు. ఏది ఏమైనా తాము ఈ స్థాయికి ఎదగడానికి దోహదపడిన అలనాటి ఉపాధ్యాయులను సాల్వాలతో జ్ఞాపికలతో సత్కరించుకుని గౌరవించి తమను ఒక గమ్యంలో పెట్టినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. 1990-91 పూర్వ విద్యార్థులు సమస్యలు ఉన్నట్లయితే ఒకరినొకరు ఆదుకొని స్నేహ సంబంధాన్ని కొన సాగించుకోవాలని ప్రతి ఏడు ఇలాంటి ఆత్మీయ సంబంధాన్ని తెలిపే కార్యక్రమాన్ని కుటుంబ సమేతంగా జరుపుకునే అవకాశం కల్పించాలని ఒకరినొకరు వేడుకున్నారు.

రామచంద్రారెడ్డి సేవలు మరువలేనివి

భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

భూధాన్‌పోచంపల్లిలోని వినోభ రామచంద్రారెడ్డి ఆశ్రమంలో రామచంద్రారెడ్డి కుటుంబ సభ్యులతో పట్టణంలో ఉన్న అన్ని వర్గాలు ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల ఆధ్వర్యంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ .. ఆనాడు రామచంద్రారెడ్డి చేసిన సేవలు మరువలేనివని, అన్ని వర్గాల ప్రజలకు 100 ఎకరాల భూమిని ధానం చేసిన మహానుభావుడని కొనియాడారు. ప్రపంచ స్థాయికి ఎదిగిన అటువంటి మహానుభావుడి విషయాలను, మధురస్మృతులను ఆయన కుటుంబసభ్యులతో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం అన్నివర్గాల ప్రజలు, రామచంద్రారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి చర్చించి ఏకగ్రీవంగా భూధాన్ రామచంద్రారెడ్డి సేవా సమితి సంఘాన్ని స్థాపించారు. ఈ సమితి యొక్క కార్యవర్గాన్ని త్వరలోనే ప్రకటించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో పెద్దల చక్రపాణి, దొడ్డిమోని చంద్రం, పోతగళ్ళ ధానయ్య, కరగళ్ళ కుమార్, కొమ్ము లక్ష్మణ్, వంగూరి రాజు, గుణిగంటి మల్లేష్, కుక్క కుమార్, నల్ల లక్ష్మణ్, కొయ్యడి నర్సింహ్మా, కొట్టం కరుణాకర్‌రెడ్డి, ఎం.డీ.అలి, సాధిక్, వంగూరి రామచంద్రం, వంగూరి సైదులు, ముప్పటి శ్రీనివాస్, ఇ.మల్లయ్య, చేరాల ప్రకాష్, వంగూరి వెంటయ్య, మోడె రాజు, వెదిర వినయ్‌చంద్రారెడ్డి, వెదిక ప్రమోద్‌రెడ్డి, సాగర్‌రెడ్డి, సుభాష్‌రెడ్డి, అరవింద్‌రెడ్డి, నాగేందర్‌రెడ్డి, సొల్లు రాంబాబు, గుర్రు బాలయ్య, సొల్లు రాములమ్మ, తాళ్ళపల్లి లక్ష్మమ్మ, కుక్క మారయ్య, పెద్దల నర్సింహ్మా, కుక్క రమేష్, పెద్దల సుధాకర్, పోతుగళ్ళ భిక్షపతిలు పాల్గొన్నారు.

సుమన్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం

గుండాల ప్రభాతవార్త:

సిపి.రామన్ అకాడమీ (సేవా సంస్కృత సంస్థ ఆధ్వర్యంలో) రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మిక పీఠం 27వ ఉగాది పురస్కార మహోత్సవ సువర్ణ కంకణ అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండాల మండలం సుద్దాల గ్రామానికి చెందిన అర్చకుడు పురోహితుడు, శిల్ప కళాకారుడు సరబోజు వెంకటేశ్వర చార్యులకు సువర్ణ కంకణ బహుమతిని సినీ నటులు తల్వార్ సుమన్, హీరో సాయి కిరణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు సివి.రామన్ అకాడమీ చైర్మన్ విజయ్‌కుమార, అకాడమీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత ప్రజలకు అవసరం

-బొడ్రాయి ప్రతిష్టకు రూ.25వేలు విరాళం

సమర్పించిన జడ్పీటీసీ శారద సంతోష్‌రెడ్డి

మోత్కూరు, ప్రభాతవార్త :

గ్రామాలలో ఉండే గ్రామదేవతలతో ప్రజలకు ఆధ్యాత్మికత, భక్తిభావం కలిగి ఉండాలని, అలా ఉంటే దైవం మనతో ఉంటారని, మనకు ఎల్లప్పుడూ మనశ్శాంతి కలుగుతుందని మోత్కూరు జడ్పీటీసీ గోరుపెళ్ళి శారద సంతోష్‌రెడ్డి అన్నారు. మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో బొడ్రాయి పునఃప్రతిష్ట కొరకు గ్రామసర్పంచ్, పెద్దలు జడ్పీటీసీ శారద సంతోష్‌రెడ్డి సహకారాన్ని కోరిగా .. అడిగిన వెంటనే స్పందించి ఆదివారం రూ.25వేలను బొడ్రాయి పునఃప్రతిష్టకు విరాళం సమర్పించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ గోరిపెళ్ళి శారధ మాట్లాడుతూ .. గ్రామంలో ఉండే గ్రామదేవతలను పూజించడం వలన ప్రజలకు మనశ్శాంతి కలుగుతుందని, గ్రామదేవతల చల్లని చూపు వల్ల మనమంతా మనశ్శాంతితో గ్రామప్రజలు సుఖ సంతోషాలతో గడుపుతామని ఆమె ఆకాంక్షించారు. బొడ్రాయి పునఃప్రతిష్టకు ప్రముఖులందరూ కూడా కలిసి సహకరించి ఈ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనాల్సిందిగా వైభవోపేతంగా జరిగేలా చూడాల్సిందిగా ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ యాదయ్య, మాజీ ఎంపీటీసీ అంతటి నర్సయ్య, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని గుజులాపురం ప్రాథమిక పాఠశాలలో 1998 -1999 సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేస్తున్న విద్యార్థిని, విద్యార్థులు 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఆనాటి పాత మిత్రులందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ ఈ రోజు జీవితంలో అనుభవిస్తున్న సందర్భాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు వీరారెడ్డి, వెంకటాచారి, గ్రామపెద్దలు మలిపెద్ది రామిరెడ్డి, చేతరాశి అంజయ్య, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

-ఆలేరు కోర్టు న్యాయమూర్తి సుమలత

గుండాల, ప్రభాతవార్త :

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆలేరు జడ్జీ సుమలత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీడీవో కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మారుతున్న కాలానికి అనుగుణంగా మహిళలు మారాలని, మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి ప్రపంచంలో మహిళలకు అన్ని రకాల అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. అందులో భాగంగా మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వెళ్తున్నారన్నారు. పురుషులతో సమానంగా స్త్రీలు ముందుకెళ్ళాలని ఆమె పిలుపునిచ్చారు. నంతరం జడ్జీ సుమలత, ఎంపీపీ తాండ్ర అమరావతి, తహసిల్దార్ జ్యోతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌లను మహిళా సర్పంచ్‌లను, ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, ఎంపీడీవో శ్రీనివాస్, సీడబ్ల్యూసీ సభ్యులు కునగళ్ళ మల్లేష్, ఆలేరు కోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు సీన శ్రీనివాస్, సర్పంచ్‌లు చిందం వరలక్ష్మి, మలిపెద్ది మాధవి, గోపాల్‌దాస్ భిక్షమమ్మ, బండారి సంధ్య, మొసలి విజిత, రాధిక, ఎంపీటీసీలు సంఘీ అలివేలు, పాయిలి కవిత, మోత్కూరు ఐసీడీఎస్ సీడీపీవో జోత్స్న, సూపర్‌వైజర్‌లు పోతరాజు మంగ, ఎస్కే యాకూబ్‌పాషాభేగం, షమీం బీ, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్ల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం వేల్పుపల్లి గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆదివారం వాటర్ క్యాన్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు సౌకర్యార్థం ప్రజలకు వాటర్ క్యాన్లు పంపిణీ చేస్తున్నట్లు రాబోయే కాలంలో ఆలేరు నియోజకవర్గం అన్ని విధాలుగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూధన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దనవత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్‌రెడ్డి, ఎంపీటీసీ కానుగంటి శ్రీనివాస్‌యాదవ్, ఓబీసీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజాలు, పాల సంఘం చైర్మన్ నరేందర్, సిద్ధులు, ఆంజనేయులు, బాలరాజు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవం సందర్భంగా సైకిల్ ర్యాలీ

తుర్కపల్లి ప్రభాతవార్త:

మహిళా దినోత్సవం పురస్కరించుకుని తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో ఆదివారం పిఎస్సి సబ్ సెంటర్ ఆధ్వర్యంలో మహిళల ర్యాలీని సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో, దేశంలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్, ఏఎన్ఎంలు పద్మావతి, కరీంబి, అంగన్వాడీ టీచర్ భాగలక్ష్మి, ఆశా వర్కర్లు విజయ, స్వరూప, మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఏకే పౌండేషన్ సేవలు అభినందనీయం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 5:

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువత ప్రభుత్వ కొలువుల పొందేందుకు ఉద్దేశించి ఏకే పౌండేషన్ వ్యవస్థాపకులు కట్టేబోయిన అనిల్‌కుమార్‌చేపడుతున్న సేవలు అభినందనీయమని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ , సినిమాటోగ్రఫి శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. అదివారం రాత్రి హైదరాబాద్‌లో తన చాంబర్‌లో పోటీ పరీక్షల ఉద్యోగాలకు సన్నద్దం అవుతున్నయువతకు స్టడీ మెటీరియల్స్ అందించేందుకు ఉద్దేశించి తయారు చేసిన పుస్తకాలను అయన అవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు చదువును అందించేందుకు ఏకే పౌండేషన్ వ్యవస్థాపకులు ముందుకు రావడం అభినందనీయమని, సేవలను ఇంకా విస్తరింపచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు

డీఈవో రవీందర్‌రెడ్డి, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు మన్నెం శ్రీనివాస్‌యాదవ్, ఐబీఎమ్ సాఫ్టవేర్ ఉద్యోగి మాదగోని మల్లీఖార్జున్‌గౌడ్, పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ పథకం ప్రారంభం

కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని 22, వార్డులో వేర్వేరుగా ఆదివారం ఆయుష్మాన్ భారత్ పథకం ఈ కేవైసీని వార్డు కౌన్సిలర్లు కోట మధ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలకు ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఆన్‌లైన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, టిఆర్ఎస్ పట్టణ ప్రచార కార్యదర్శి తొగరు మధు, వార్డు పెద్దలు బొర్రా వంశీ. రాచకొండ సత్యం, తాడేపల్లి విజయ్, బంగారపు కరుణాకర్, తిమ్మారెడ్డి తరుణ్, పవన్, తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో కౌన్సిలర్ పెండెం వెంకటేశ్వర్లు ఆయుష్మాన్ భారత్ ఈ కేవైసీ పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గండుపునేని పద్మ నాగేశ్వరరావు, తిపిరిశెట్టి సుశీల

రాజు, ఆలేటి పెద్ద సత్యనారాయణ, బెలిదె వెంకటరమణ, తంగెళ్ల సురేష్, ఎర్ర హనుమంతరావు, రాపోలు శ్రీనివాస్, పాయిలి వెంకటేశ్వర్లు, ఆర్‌పిలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉత్కంఠకు వాయిదాతో తెర

మునగాల, మార్చి 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని కలకోవలో మత్స్యకార్మిక సంఘం ఎన్నిక ఉత్కంఠ వాతావరణానికి వాయిదాతో తెరపడిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గ్రామంలో మత్స్య కార్మిక సంఘం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా రాజకీయ పక్షాల నేతల పోటాపోటీతో గ్రామంలో ఎన్నికపై ఇప్పటికే రెండు పర్యాయాలు వాయిదా వేశారు. ఎట్టకేలకు సిపిఎం పార్టీకి చెందిన నాయకులు తమదైన శైలిలో కోర్టు నుండి ఉత్తర్వులు తీసుకురావడంతో ఆదివారం ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా ఎన్నిక నిర్వహణకు వచ్చిన సిబ్బందితో గ్రామంలో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మత్స్య కార్మిక సహకార సంఘంలో 45 మంది సభ్యులు ఉండగా ఇరువురు మృతి చెందగా 43 మంది సభ్యులు ఉండడంతో 36 మంది సిపిఎం పార్టీకి చెందిన వారు కాగా దీనిపై నలుగురు సభ్యులు ఉన్న టిఆర్ఎస్ వారు ఎన్నికను పలుమార్లు అడ్డుకున్నట్లు సిపిఎం నాయకులు ఆరోపిస్తున్నారు. విషయాన్ని గమనించిన పోలీసులు ఘర్షణ వాతావరణం తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా గ్రామానికి ఇరువైపులా బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణ అధికారి అనారోగ్యగానికి గురయ్యారనే కారణంగా హాజరు కాకపోవడంతో ఉత్కంఠగా

జరగనున్న ఎన్నిక వాయిదా వేసినట్లు ఆర్డీవో కిషోర్‌కుమార్ తెలిపారు. తిరిగి ఎన్నిక తేదీ త్వరలో నిర్ణయించనున్నట్లు తెలిపారు. గ్రామంలో మత్స్య సహకార సంఘం ఎన్నికల్లో రాజకీయాలు చోటుచేసుకుంటున్నాయని పలువురు పేర్కొంటున్నారు.భారీ బందోబస్తు:

మండల పరిధిలోని కలకోవలో మత్స్య సహకార సంఘం ఎన్నికల సందర్భంగా భారీ బందోబస్తు నిర్వహించినట్లు డిఎస్పీ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. మునగాల సీఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటు చోటుచేసుకోకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ఈ ఎన్నిక నిర్వహణకు ఐదుగురు సీఐలు, 12 మంది ఎస్ఐలు, 70 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించినట్లు తెలిపారు.

ప్రవేశ పరీక్షకు 468 మంది విద్యార్థులు హాజరు

నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త

2023-34 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గాను ఆదివారం నడిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించిన సీవోఈ సెట్ ప్రశాంతంగా జరిగింది. 504 మంది విద్యార్థులకు గాను 468 మంది విద్యార్థులు హాజరు కాగా 36 మంది గైర్హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ సిహెచ్. ధనవిజయలక్ష్మి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్న 1 గంటల వరకు పరీక్ష నిర్వహించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించి పకడ్బందీగా ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్ హసీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

మండలంలోని గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ సమావేశాన్ని ఆ పార్టీ అధ్యక్షుడు నమ్ముల విజయ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అనుబంధ సంఘం యువజన కాంగ్రెస్ గ్రామశాఖ పూర్వ కమిటీని రద్దు చేసి 14 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా దొంతరబోయిన శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా దోర్నాల వంశీ, ప్రధాన కార్యదర్శిగా జిల్లా వెంకటేష్, సహాయ కార్యదర్శిగా మహ్మద్ సోహెల్, సలహాదారుడిగా అన్నెబోయిన దిలీప్, కార్యవర్గ సభ్యులుగా కంకల ఉదయ్‌కుమార్, దొంతరబోయిన సాయి, రెడపాక కిషోర్, నగ్గాల కిరణ్, చెరుకు రవికాంత్, బొడిగె ప్రశాంత్.

కార్మికులందరు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలి

హుజూర్‌నగర్ మార్చి 5 ప్రభాతవార్త

అర్హులైన కార్మికులందరు సంక్షేమ బోర్డులో సభ్యులుగా చేరాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ కోరారు. ఆదివారం పట్టణంలోని గోవిందపురంలో జరిగిన ఏఐటియుసి అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటియుసి పోరాట ఫలితమే భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమబోర్డ్ ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి కార్మికుడు బోర్డులో సభ్యత్వం తీసుకోవడం ద్వారా ప్రమాదబీమా, ఆడ పిల్లల చదువులకు, పెండ్లిళ్లకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్మికులందరికీ కేంద్ర ప్రభుత్వం స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నూతన పట్టణ అధ్యక్షునిగా ముడుసు పాపారావును ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జట్టి ప్రసాద్, రాజు, భాస్కర్, జయరాజు, శాంతయ్య,వెంకటేశ్వర్లు,సామేల్, ఏసుపాదం తదితరులు పాల్గొన్నారు.

15 నుండి రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలు

నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థుల రెండవ ప్రీ ఫైనల్ పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ షెడ్యూల్ ఉత్తర్వులను జారీ చేశారు. ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ నెల 15వ తేదీన తెలుగు, 17న హిందీ, 20న ఇంగ్లీష్, 23న గణితం, 25న ఉదయం 9:30 గంటల నుండి 11 గంటల వరకు భౌతికశాస్త్రం, 11:20 గంటల నుండి 12:50 గంటల వరకు జీవశాస్త్రం, 27న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహిస్తారు. 28న ప్రీ ఫైనల్ పరీక్షా ఫలితాలను ప్రకటించి చర్చించాల్సి ఉంటుంది. ప్రశ్నాపత్రాలను పరీక్షా సమయానికి అర గంట ముందు ఒపెన్ చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు. ప్రశ్నాపత్రాలు డీసీఈబీ సూర్యాపేట నుండి పొందవచ్చన్నారు. విద్యార్థులను రెండవ ప్రీ ఫైనల్ పరీక్షలకు సిద్ధం చేయాలని సదరు ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఘనంగా సైన్స్ ఫెయిర్ వేడుకలు

కోదాడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

స్థానిక జయ పాఠశాలలో ఆదివారం జయ సృష్టి 2023 పేరుతో సైన్స్

ఫెయిర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ పాఠ్య పుస్తకాలలోని వివిధ రకాల అంశాలను ప్రయోగాల రూపంలో వివరించారు. భౌతిక, రసాయన, సాంఘికశాస్త్ర. జీవశాస్త్రాల్లో విషయాల అనువర్తనాలను సులువుగా అర్థమయ్యేలా తమ ప్రయోగాలతో వివరించారు. రక్త పరీక్షలు నిర్వహించి మెడికల్ క్యాంపులు, సంస్కృతి సంప్రదయాలు తెలిపే బొమ్మల కొలువు, భయకంపితులను చేసిన డెవిల్ హౌస్, హైడ్రాలిక్ మిషన్స్, పిఎస్ఎల్‌విసి 33, 37 నమూనాలు, నానో ట్యూబ్ నమూనా, ఎలక్ట్రానిక్ హోమ్ అప్లయన్సెస్ కం ట్రోల్డ్ బై రిమోట్ ఫుడ్ కోర్టు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈవో సలీం షరీఫ్ మాట్లాడుతూ జయ సృష్టిని ప్రతి సంవత్సరం నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, శాస్త్రీయ నైపుణ్యాన్ని పెంపొందించగలుగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు బింగి జ్యోతి, ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై కెసిఆర్ చిన్నచూపు

చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై తెలంగాణ ప్రభుత్వం, కెసిఆర్ చిన్నచూపు చూస్తున్నారని బిజెపి జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యుడు పల్లపు బుద్దుడు విమర్శించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అంతోదయ సిద్ధాంతంతో ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం, ఆహారం అందుబాటులో ఉండేలా వివిధ పథకాలను ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా 1665 రకాల రోగాలకు చికిత్స ఉచితంగా అదుతుందని తెలిపారు. అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వాటాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం కేంద్ర పథకాలను ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తుందని విమర్శించారు. కేంద్రం అమలు చేస్తున్న అన్ని పథకాలను రాష్ట్ర

'శిల్పకళా సామ్రాట్'తో డా॥వేలు ఆచార్యులకు ఘన సత్కారం

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త

ఆధ్యాత్మిక, భక్త భావాలను ప్రజల్లో మరింత పెంపొందించేలా ప్రతి పురోహితుడు పాటుపడాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. విరాట్ సేన(విశ్వ బ్రాహ్మణ సేవా సంస్థ) ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో యాదాద్రి దేవస్థాన ప్రధాన స్థపతి డా।వేలు ఆనందాచార్యులను శిల్పకళా సామ్రాట్ బిరుదును అందజేసి ఘనంగా సత్కరించారు. ముఖ్య అతిథిగా కౌన్సిలర్లు పోలోజు వనజ అనిల్, పోలోజు శ్రీధర్‌బాబులు ముఖ్య అతిథులుగా హాజరై సత్కరించారు. అదే విధంగా సీనియర్ విశ్వ బ్రాహ్మణ పురోహితులకు రాచకొండ పురస్కారాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విరాట్ సేవా సభ్యులు రాచకొండ వేణు కుమారాచార్యులు, చౌదరి మెట్టు శ్రీనివాసాచార్యులు, రాచకొండ భాస్కరాచార్యులు, కాసోజు శ్రీనివాసాచార్యులు, పురోహిత రత్న అవార్డు గ్రహిత నాగార్జున సత్యనారాయణశర్మ, కాసోజు శివానందాచార్యులు, వెంకిరాల

అమరేంద్రాచార్యులు, దేవరకొండ హరికృష్ణాచార్యులు, పులిగిల్ల అచ్యుత ఉదయ్‌కుమార్ తదితరులున్నారు.

అమ్మవారి కళ్యాణ మహోత్సవములను విజయవంతం చేయాలి

- ఆలయ చైర్మన్ బత్తుల వెంకటస్వామి

మేళ్ళచెరువు మార్చి 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యస్వామివార్ల దేవాలయంలో ఆదివారం జరిగిన కళ్యాణ మహోత్స వముల తిరునాళ్ల జాతర ఏర్పాట్ల సమావేశంలో ఆలయ చైర్మన్ బత్తుల వెంకటస్వామి మాట్లాడుతూ ఈనెల 6వతేది సోమవా రం నుండి మూడురోజుల పాటు జరుగు తిరుపతమ్మ తల్లి కళా ్యణ మహోత్స వముల కార్యక్రమాలను వియవంత ం చేసేందుకు స్థానిక భక్తులంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. 6వ తేది సోమవారం గణపతిఆరాధన, కుంకుమార్చనలు, శాంతి హోమములు, అభిషేకములు, పుట్టింటి పసుపు కుంకుమలు, అమ్మవారి ప్రభల ఊరేగింపు, అమ్మవారి కళ్యాణ మహోత్స వం, అన్నప్రసాదవితరణ, 7వ తేదీన అమ్మవారికి బోనాల సమర్పణ, మొక్కు బడుల సమర్పణ, ప్రభోత్స వములు, అన్నప్రసాద వితరణ, 8వ తేది బుధవారం అనేక సాంస్కృతిక కార్యక్రమా లు, అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరుగు ఇట్టి పవిత్ర కార్యక్రమాలలో స్థానిక ప్రజలంతా పాల్గొని తీర్థప్రసాద ములు స్వీకరించి అమ్మవారి అనుగ్రహం పొందగలరని కోరారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు పదిలోజు గోవిందాచారి, బుద్ధి వెంకటేశ్వరరావు, బత్తుల శివ, చిన్నపంగు పెదనాగులుతోపాటు ఆలయ కమిటి సభ్యులు,జా తర కమిటి సభ ్యలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

ప్రియా సిమెంట్స్‌కు రెండు ఉత్తమ అవార్డ్‌లు

మేళ్ళచెరువు మార్చి 5 ప్రభాతవార్త

స్థానిక రెయిన్ ఇండస్ట్రీయస్ ప్రియా సిమెంట్ వారికి ఆదివారం హైద్రాబాద్‌లో ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఆధ్వర్యంలో శ్రీవెంకటేశ్వర గార్డెన్ ఫంక్షన్‌హాల్, బాచుపల్లిలో జరిగిన గనుల పర్యావరణ, ఖనిజ సంరక్షణ, సదస్సులో శాస్త్రీయ పద్ధతిలో పురోగతి, ఓవరాల్ ప్రసార్‌మెంట్స్‌లో సైంటిఫిక్ సిస్టమాటిక్ డెవలప్‌మెంట్‌లో, మైన్ ్సలో హరితహారం, మొక్కల సంరక్షణ, భద్రతా సూత్రాలు పాటించే కార్యక్రమాలలో రెండు ఉత్తమ అవార్డులను ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ ఛీఫ్ కంట్రోలర్ టిఎం.శర్మ చేతుల మీదుగా పరిశ్రమ అధికారులు గుర్రప్ప, శ్రీనివాసరెడ్డిలకు అందజేశారు. ఈ కార్యక్రమాలలో ఇండియిన్ బ్యూరో ఆఫ్ మైన్ ్స అధికారులు, పరిశ్రమ అధికారులు పాల్గొ న్నారు.

భవన నిర్మాణ కార్మికుల కార్డు పొందాలి

నేరేడుచర్లటౌన్ మార్చి 5 ప్రభాతవార్త

ప్రైవేట్ ఎల క్ట్రికల్ టెక్నిషియన్ యూనియన్ ఫెడరేషన్‌లో ప్రతి సభ్యుడు భవన నిర్మాణ కారి ్మకుల కార్డు పొందాలని ఆ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేష్టవేణి సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి పెద్దోజు రమణాచా రి, జిల్లా ఉపాధ్యక్షులు మందాడి సైదులు కోరారు. ఆదివారం నేరేడుచర్లలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నిషియన్ యూని యన్ ఫెడరేషన్ మండల నూతన కమిటి సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సభ్యుడు ప్రతి నెల సభ్యత్వం చెల్లి ంచి యూనియన్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని తెలిపారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నా రు. గౌరవ అధ్యక్షుడిగా పోరెడ్డి శ్రీనివాసరెడ్డి,పాండు, అధ్యక్షుడిగా వంగాల రవీంద్రాచారి, ప్రధాన కార్యదర్శి రాం బాబు, ఉపాధ్యక్షులుగా రాచమళ్ల నరేష్, కారింగుల కిరణ్, సహాయ కార్యదర్శిగా వెంకటాచారి, రాజుచారి, కోశా ధికారిగా భూపాల్‌రెడ్డిలు ఎన్నికయా ్యరు. ఈసమావేశంలో హుజూర్‌నగర్ కార్యవర్గసభ్యులు రవి, ప్రైవేట్ ఎలక్ట్రిక ల్ టెకి ్నషియన్‌లు పాల్గొన్నారు.

గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులపై సర్వే

నేరేడుచర్లరూరల్ మార్చి 5 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని బోడల్‌దిన్న గ్రామంలో ఐఎస్ఎస్ బృందం జరిగిన అభివృద్ధి పనులపై ఎంపిపి లకుమళ్ల జ్యోతి, జడ్‌పిటిసి రాపోలు నర్స ్య ్యలతో కలిసి గ్రామంలో పర ్యటించి పలు అభివృద్ధి పనులపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్‌పిటిసి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులను,అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుండి వివరాలు సేకరించారు. 5గురు సభ్యుల బృందం ఆదివారం గ్రామస్థా యి లో వైద్య ఆరోగ ్య పరిస్థితులపై మహిళ సంఘాలలో జరుగుతున్న పనుల గురించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సరిత, ఎండివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, కార ్యదర్శి వరియా తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా నరేస్‌నాయక్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 5:

ఈనెల 1, 2 తేదీల్లో మిర్యాలగూడలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మూడవ మహాసభల్లో హాలియాకు చెందిన రమావత్ నరేస్‌నాయక్‌ను సంఘం రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నరేష్‌నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై అనునిత్యం పోరాటం చేస్తున్న ఏకైక సంఘం తెలంగాణ గిరిజన సంఘం అని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీరామ్‌నాయక్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు రవినాయక్, కొర్ర శంకర్‌నాయక్, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

అభ్యాసన సామర్థ్యాలు పెంపొందించుకోవాలి

హాలియా, ప్రభాతవార్త. మార్చి 5:

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి అభ్యాసకులు అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని పలోరెడ్డి పౌండేషన్ నిర్వాహకులు పలోరెడ్డి నర్సింహారెడ్డి సూచించారు. అదివారం అభ్యాసకులకు పలోరెడ్డి పౌండేషన్ నిర్వాహకులు పలోరెడ్డి నర్సింహారెడ్డి సూచించారు. అదివారం అభ్యాసకులకు పలోరెడ్డి పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ 2022-23 విద్యా సంవత్స రానికి గాను అభ్యాసకులకు నిరంతరం శిక్షణ అందించామని వీటిని ఈసేవలను ఉపాధ్యాయులు భవిష్యత్‌లో మరింత ఉపయోగించుకోవాలని సూచించారు. ఈసందర్భంగా పలువురు ఉపాధ్యాయులు పౌండేషన్ సేవల పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులకు బ్లాక్ బోర్డ్స్, నోట్‌బుక్స్ కథల పుస్తకాలు, పలకలు, పెన్నులు పెన్సిళ్లు, ట్రైనింగ్ బుక్స్ అందించారు. కార్యక్రమంలో ప్రొపెసర్ పలోరెడ్డి యాదగిరిరెడ్డి, డైరెక్టర్ నర్సింహారెడ్డి, 4 మండలాల కోఆర్డినేటర్స్ రమేష్‌రెడ్డి, శేఖర్, అంజి, రిజ్వాన్‌బాబా, 4 మండలాల అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.

నాటక వైభవరత్న అవార్డు అందుకున్న రామస్వామి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 5 ప్రభాతవార్త

మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన తెలంగాణ రంగస్థల పౌరాణిక, జానపద కళాకారుడు యరగాని రామసా ్వమిగౌడ్ నాటక వైభవరత్న అవార్డ్ ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.వి.రామన్ అకాడమీ సేవా సంస్థ్థ సాంస్కృతిక సంస్థ రుద్రాక్ష వైభవం ఆధ్యాత్మి ్మక పీఠం ఆధ్వర్యంలో ఉగాది మహోత్స వసువర్ణ కంకణ అవార్డ్‌ను, రుద్రాక్ష వైభవ సువర్ణ అవార్డ్, నాటక వైభవరత్న అవార్డ్‌ను ప్రముఖ సినీహీరో తల్వార్ సుమన్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డ్ రావడం పట్ల రామస్వామి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు విజయ్‌కుమార్, శ్రీకృష్ణ చాముండేశ్వరి మహర్షి, కెవిన్.రావు,రాందాస్, మధుసూదన్, సాయికిరణ్, మధు, గోపాల్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తీర్ణత శాతం పెంచి పాఠశాలకు పేరు తేవాలి : ఎమ్మెల్యే కిషోర్

తిరుమలగిరి 05 ప్రభాతవార్త

విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శనివారం రాత్రి నిర్వహించిన ఫాతిమా ఇంగ్లీష్ మీడియం 30వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత శాతం పెంచినట్లయితే ఆ పాఠశాలకు ఆ ఉపాధ్యాయులకు మంచి పేరు తెచ్చిన వాళ్లవుతారని ఆయన అన్నారు. విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, పిఏసిఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఎంఇఓ శాంతయ్య, పాఠశాల చైర్మెన్ బాలరాజు, కార్యదర్శి స్లివరాణి, ప్రిన్సిపల్ భిక్షపతి, ఏఓ ఆంథోని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ ఆలయంలో ఐఐఎస్ అధికారిణి కాత్యాయని ప్రత్యేక పూజలు

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త

పంచాయతీరాజ్ డిపార్టుమెంట్‌లో సిఇఓగా పనిచేస్తూ కాత్యాయనిని యూపిఎస్‌సి ఐఎఎస్ అధికారిణిగా పదోన్నతి కల్పించిన సందర్భంగా ఆదివారం చౌటుప్పల్ మండలం దండు మల్కాపురంలోని ఆంథోల్ మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాత్యాయని ప్రస్తుతం మంత్రి కేటిఆర్ వద్ద ఓఎస్డీగా పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిఇఓల సంఘం అధ్యక్షులు రాఘవేంద్రరావు, యాదాద్రి జెడ్పీ సిఇఓ కృష్ణారెడ్డి, పలువురు డిప్యూటీ సిఇఓలు, ఎంపిడిఓలు, ఎంపిడిఓలు రాములు, ఆలయ ఇఓ చిట్టేడి వెంకట్‌రెడ్డి తదితరులు ఘనంగా సత్కరించారు.

నేడు క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలు ప్రారంభం

బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త

బీబీనగర్ మండలం రాయరావుపేట క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలను ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ అధ్వర్యంలో సోమవారం ప్రారంభించడం జరుగుతుందని గ్రామ క్రికెట్ టోర్నమెంట్స్ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడల నిర్వాహణ ప్రాంతాన్ని ఆదివారం ఎంపిపి సుధాకర్‌గౌడ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ క్రీడలు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించుకోవాలని, గ్రామీణ క్రీడా కారుల్లో దాగియున్న ప్రతిభను వెలికి తీసేందుకు క్రీడా పోటీలు దోహదపడుతాయన్నారు. ప్రారంభోత్సవానికి సర్పంచ బొర్ర సంతోష రమేష్, ఎంపిటిసి ఎరుకల విజయలక్ష్మి పాండురంగం, ఉప సర్పంచు నాశబోయిన శ్రీనివాస్, సెక్రటరీ, వార్డు సభ్యులు, వివిధ విభాగాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఉపయోగించుకోవాలి

నడిగూడెం, మార్చి 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఆయుష్మాన్ భారత్ పథకాన్ని ఉపయోగించుకోవాలని బిజెపి వాణిజ్య సెల్ జిల్లా కన్వీనర్ వంగవీటి శ్రీనివాసరావు అన్నారు. ఈ పథకం కింద రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యాన్ని పొందవచ్చన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన వారంతా కామన్ సర్వీస్ సెంటర్‌లలో పీఎంజెఎవై వెబ్‌సైట్‌లలో వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఆధార్ నెంబర్, చిరునామా, సెల్ నెంబర్, తెల్ల రేషన్ కార్డు నెంబర్ తదితర వివరాలను నమోదు చేయించి బయోమెట్రిక్ చేయాలన్నారు. గ్రామాల్లో సిఎస్‌సి సెంటర్లు అందుబాటులో ఉన్నందున తెల్లరేషన్ కార్డులు కలిగిన వారంతా వెబ్‌సైట్‌లో వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ కింద రూ. 2 లక్షలు ఉచిత వైద్యం అందించగా ఆయుష్మాన్ భారత్ పథకం కింద రూ. 5 లక్షల వరకు ఉచిత వైద్యం పొందవచ్చన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ పథకం విషయమై గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

తాళం పగలగొట్టి నగదు, బంగారం చోరీ

మిర్యాలగూడ క్రైం, మార్చి 5 ప్రభాతవార్త



తాళం పగలగొట్టి ఇంట్లో ఉన్న నగదు, బంగారం చోరి జరిగిన సంఘటన ఆదివారం వెలుగు చూసింది. బాధితుడు దొడ్డ సందీప్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని శాంతినగర్‌లో నివాసం ఉంటున్న తాము ఫిబ్రవరి 27న తన బంధువుల పెళ్లికి వెళ్లి ఈనెల 4న రాత్రి ఇంటికి రాగా తాళం పగలగొట్టి బీరువా తెరిచి ఉందని చెప్పారు. బీరువాలో దాచిన రూ.1.30లక్షల నగదు, తులంన్నర బంగారం, అరు తులాల వెండిని గుర్తు తెలియని వ్యక్తులు దోచుకోళ్లారని చెప్పారు. ఇదే విషయమై టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు పోలీసులు తెలిపారు.

నేడు బిజెపి నియోజకవర్గస్థాయి సమావేశం: రతన్‌సింగ్‌నాయక్

మిర్యాలగూడ క్రైం,మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గస్థాయి భారతీయ జనతా పార్టీ సమావేశాన్ని ఈనెల 6న పట్టణంలోని నందిపాడ్‌రోడ్‌లో గల బృందావన్‌గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నట్లు మిర్యాలగూడ అసెంబ్లీ కన్వీనర్ భాణావత్ రతన్‌సింగ్‌నాయక్ తెలిపారు. స్థానికంగా అయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా జిల్లాఇంచా అర్.ప్రదీప్‌కుమార్ మిర్యాలగూడ పాలక్ కవిత, ప్రభరి గోగిరెడ్డి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాస్‌రావులు హాజరుకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల ఇంచారిజ్‌లు, రాష్ట్ర, జిల్లా ప్రదాధికారులు, వివిధ మోర్చాల అధ్యక్ష, కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇంచారిజ్‌లు, సహ ఇంచారిజ్‌లు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలన్నారు.

రెండు కుటుంబాలకు అర్థిక సహాయం

మిర్యాలగూడ రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం జపిత్‌వీరప్పగూడెం, అన్నారం గ్రామాలకు చెందిన పెయ్యల శ్రీను తండ్రి బుచ్చయ్య, బచ్చలకూరి వీరయ్య తల్లి పెద్దఈదమ్మ ఇటీవల మృతి చెందారు. బుచ్చయ్య మృతి పట్ల ఎంపిటిసి వంకాయలపాటి రత్నకుమారిచలపతిరావు అకిలపక్షం సభ్యులు అదివారం శ్రీనును పరామర్శించారు.అనంతరం రెండు కుటుంబాలకు 5వేల చొప్పున నగదు అందజేయడంతో పాటు 50కిలోల చొప్పున బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జిందా, మాజీ సర్పంచ్ వెంకటయ్య, పేలపోలు సైదయ్య, పేలపోలు శ్రీనివాస్, మోహన్, నవీన్, కందుల శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హెచ్చ స్వామిని పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి

చిట్యాల రూరల్, మార్చి 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన వార్డు సభ్యులు హెచ్చ స్వామి సతీమణి హెచ్చ లలిత రెండు రోజుల క్రితం మృతి చెందారు. ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గ్రామంలోని మృతురాలి నివాసానికి వెళ్లి హెచ్చ స్వామిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినన వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సింగిల్‌విండో చైర్మన్ రుద్రారపు భిక్షపతి, పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, ఉప్పరబోయిన స్వామి, పెర్క సైదులు, రూపని దుర్గయ్య, వలిగొండ రామచంద్రయ్య, ముద్దసాని రమణారెడ్డి, పొలిమేర నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి

అనంతగిరి, మార్చి 5 ప్రభాతవార్త

సూర్యాపేట జిల్లా రైస్ మిల్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సోమా నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయనను సన్మానించారు. రైస్ మిల్లర్స్ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా నర్సయ్య హామీ ఇచ్చారు. అందరినీ కలుపుకుపోతూ అసోసియేషన్ పటిష్టానికి తోడ్పడతానన్నారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్, కెజి టు పిజి విద్యా సంస్థల రాష్ట్ర నాయకులు గింజల రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

తిరుమలగిరి 05 ప్రభాతవార్త

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కోటచలం అన్నారు. ఆదివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తిరుమలగిరిలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యం బాగుంటుందన్నారు. యోగ, వ్యాయామం, నడక, ధ్యానం లాంటివి చేయాలన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు. రాజకీయంగా వ్యాపారంతో పాటు వైద్యులుగా, ఇంజనీర్లుగా ప్రభుత్వ ఉద్యోగులుగా చిరు వ్యాపారులతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, సామాజిక ఆరోగ్య అధికారి బిచ్చునాయక్, సూపర్‌వైజర్ రామచంద్రు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు రామచంద్రన్‌గౌడ్, అయిత శ్రీనివాస్, నాని శ్రీను, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి మార్చి 5 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆదివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరి కొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి,ఆం జనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జాజిరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 89వ వార్షికోత్సవం

అర్వపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:

జాజిరెడ్డిగూడెంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 89వ పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. 1935లో అప్పటి నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలన కాలంలో బాలికల కొరకు ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. 88 సంవత్సరాలు పూర్తి చేసుకుని 89వ సంవత్సరం సందర్భంగా వార్షికోత్సవాన్ని పూర్వ విద్యార్థులు, గ్రామస్తులు సహకారంతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. అనంతరం పాఠశాలలో చదువుకొని అదే పాఠశాల ఉపాధ్యాయులుగా పనిచేసి రిటైర్డ్ అయిన జాజిరెడ్డిగూడెం గ్రామం ఉపాధ్యాయులైన కర్నాటి రంగయ్య, సుతారపు క్రిష్ణయ్య, గోల్లబోయిన అక్కులు, రెడ్డిమల్ల నర్సయ్య, ఎల్లంల కొమురెల్లిలను వార్షికోత్సవ కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులను, దాతలను ఘనంగా సనాన్మించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుంబం ఉషారాణి నాగరాజు, ఎస్ఎంసీ చైర్మన్ వంగూరి లింగమల్లు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కె. తబిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాటిక సుధాకర్, ఉపాధ్యాయులు పగిళ్ల సైదులు, సురుణ ఇందిరా, వెంకటేశ్వర్లు, మంజుల, మధుసుదన్‌రావు, దిశ గ్రామీణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లబోయిన అంబేద్కర్, టీపీటీఎఫ్ మండల అధ్యక్షులు దబ్బేటి యాదగిరి, గ్రామస్తులు దాసరి సోమయ్య, దడిపెల్లి వెంకట్, కొప్పుల సోమిరెడ్డి, శగ నసీర్, ఇరుగు రాములు, రింగు శ్రీనివాస్, ఆకారపు నాగరాజు, ఆజాద్, జగన్నాద్, బింగి సతీష్, బింగి కృష్ణమూర్తి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

మంత్రికి ఆహ్వాన పత్రిక అందజేత

నూతనకల్, మార్చి 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో ఈ నెల 9 నుండి 14 వరకు జరుగనున్న బొడ్రాయి ముత్యాలమ్మ పోతరాజుల విగ్రహాల ప్రతిష్టా మహోత్సవం కార్యక్రమంకి ముఖ్యఅతిథిగా సూర్యాపేట విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఆదివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను పీఎసీఎస్ చైర్మన్, సర్పంచ్ కనకటి సునీత వెంకన్న, జడ్పీటీసీ సభ్యులు కందాల దామోదర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మన్నెం రమేస్‌లు అందజేసి ఆహ్వానించారు.

ఆటో- లారీ ఢీ, పలువురికి గాయాలు

మఠంపల్లి మార్చి 5 ప్రభాతవార్త

ఆటో- లారీ ఢీ కొని పలువురికి గాయాలైన సంఘటన ఆదివారం మండలంలోని పెదవీడు వద్ద చోటు చేసు కుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆటో 9మంది ప్ర యాణీకులతో మట్టపల్లి నుండి మఠంపల్లికి వస్తుండగా మార్గ మద్యలో పెదవీడు మూ లమలుపు వద్ద ముందు ఒక లారీ వెళుతుండగా వెనుక ఆటో, ఆటో వెనుక మరో లారీ వెళుతున్నాయి. ముందు లారీ సడన్‌గా బ్రేక్ వేయడంతో ఆటో వెనుక ఉన్న లారీ ఆటోను ఢీ కొనడంతో ఆటో ముందు లారీకి ఆటో ఢీ కొని ఆటోలో ప్రయాణిస్తున్న రెడపంగు బిక్షం, కాంతారావు,పద్మకు తీవ్ర గాయాలు కాగా వారిని హుజూర్‌నగర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మరో 5గురికి స్వల్పగాయాలు కాగా వారి ని చికిత్స నిమిత్తం మఠంపల్లికి తరలించారు.

గుంటి పిచ్చయ్యకు రంగస్థల సేవా సామ్రాట్ బిరుదుతో సత్కారం

మఠంపల్లి మార్చి 5 ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన ప్రముఖ కళాకారుడు గుంటి పిచ్చయ్యకు కళారంగంలో ఆయన చేస్తున్న సేవలను గుర్తించి గోదావరి ఉత్సవాలలో భాగంగా రంగస్థల సేవాసామ్రాట్ బిరుదుతో ఆయనను ఘనంగా సత్కరించినట్లు ఆది వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరరాగార్చన ఒకమహిళ అందుకో నీకు నీరాజనం అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలలో భాగంగా ఏపి ఎన్‌జివో హోం వారు రాజమండ్రిలో గోదావ రి ఉత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో మండలకేంద్రానికి చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య ను ముఖ్య అతిథిగా ఆహ్వానించి ఘనంగా సత్కరించి మెమోంటోను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వరరాగార్చన అధ్యక్షులు యువి.రత్నం, ఉపాధ్యక్షులు ఇట్టా విరలా ఉదయభాను, నల్లా విజయలక్ష్మి త దితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో ఘనంగా జయసృష్టి వేడుకలు

ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

సూర్యాపేట, మార్చి 5, ప్రభాతవార్త:

జయ ఉన్నత పాఠశాలలో ఆదివారం సైన్స్‌ఫెయిర్‌ను జయ సృష్టి 2023 ఘనంగా నిర్వహించారు. ఈ సైన్స్‌ఫెయిర్‌కి ముఖ్యఅతిథిగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హాజరయ్యారు. విద్యార్థులతో మమేకం అవుతూ ప్రదర్శనలను చూసి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. జయ స్కూల్ విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్‌ఫెయిర్ పట్ల విద్యార్థులను, ఉపాధ్యాయులను మేనేజ్‌మెంట్ వారిని మంత్రి జగదీష్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జడ్పి వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, తల్లిదండ్రులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 5 ప్రభాతవార్త

రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం తగలడంతో మహిళ మృతి చెందిన సంఘటన హుజూర్‌నగర్‌లోఆదివారం చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హుజూర్‌నగర్ నియోజకవర్గం గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన రావూరి సునీత (33) తన భర్త వెంకటేశ్వర్లుతో కలిసి ఇంటి నుండి కోదాడలో గల తన కూతురు దగ్గరకు వెళుచుండగా హుజూర్‌నగర్ పట్టణంలోని మిరా ్యలగూడ రోడ్డు నందుగల బజాజ్ షోరూం సమీపంలో ప్రమాదవశాత్తు ద్విచ క్ర వాహనంపై నుండి కిందపడటంతో తలకు బలమైన గాయాలు తగలగా హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మృతి చెందటం జరిగింది. భర్త రావూరి వెంకటేశ్వర్లుఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

నేటి నుండి దొండపాడు, రేబల్లె గ్రామాలలో తిరునాళ్లు

చింతలపాలెం మార్చి 5 ప్రభాతవార్త

మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో తిరుపతమ్మ అమ్మవారి 20వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు, రే బల్లె గ్రామంలో శ్రీవెంకటేశ్వర, గంగా పార్వతి సమేత, శ్రీశారద చంద్రమౌళీశ్వరస్వామివార్ల దేవస్థానముల కళ్యాణ బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నట్లు ఆలయ కమిటి చైర్మన్లు, కమిటి సభ్యులు తెలిపారు. ఈ కళ్యా ణ బ్రహో ్మత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలన్నారు. ఈ మహోత్సవాల సందర్భంగా నిర్వహించే క్రీడా పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించాలని కోరారు.

పేద ప్రజలకు సియంఆర్ఎఫ్‌తో మెరుగైన వైద్య సేవలు

గుర్రంపోడ్, మార్చి 5, ప్రభాతవార్త:

గుర్రంపోడు మండల కేంద్రంలో ఆదివారం నాడు నల్లగొండ జిల్లా శాసన

మండలి సభ్యులు యం.సి. కోటిరెడ్డి గుర్రంపోడ్ మండల కేంద్రంలో నడికూడ, వట్టికోడు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన రూ. 35వేలు విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ కమిషనర్ చైర్మన్ తారిక్ అన్సారీకు శుభాకాంక్షలు:

నూతనకల్, మార్చి 5, ప్రభాతవార్త:

ఇటీవల తెలంగాణ సీఎం కేసీఆర్ నియమించిన రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారీను ఆదివారం కోఆప్షన్ మెంబర్ పోరం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అలీ అబ్బాన్ హైదరాబాద్‌లో కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలి యజేయడం జరిగింది. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ సమర్థవంతంగా ఒక మంచి వ్యక్తికి ఈ బాధ్యతలు ఇవ్వడం హ ర్షదగనీయమైన విషయమని, రాష్ట్రంలో మైనారిటీల సమస్యలు పరిష్కరించడానికి ఆయన కృషి చేస్తారని ఆశిస్తున్నామని ఆషాభావం వ్యక్తం చేయ్యడం జరిగింది.

సుందరగిలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచారం

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ఆదివారం రోజున శ్రీవేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేసి అనంతరం ఇంటింటికి తెలుగుదేశం పార్టీ ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు హుస్నాబాద్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కోఆర్డినేటర్ బత్తుల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ పర్లపల్లి రవీందర్, రాష్ట్ర నాయకులు దామెర సత్యంలు పాల్గొని మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత కాలం తెలుగుదేశం పార్టీ ఉంటుందని, అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలన వైభవ కాలంలో అనేక సంక్షేమ అభివృద్ధి పథకాల ద్వారా తెలంగాణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచిందని అలాగే నియోజక వర్గంలోని ప్రతి ఇంటికి వెళ్ళి తెలుగుదేశం చేసిన అభివృద్ధి,

సంక్షేమాన్ని ప్రచారం చేసి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమం కూడా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా సుందరగిరిలో ఇంటింటికి వెళ్ళి తెలుగుదేశం పార్టీ ప్రచారం నిర్వహించారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ దళిత నాయకులు చింతకింది సింగరి, హుస్నాబాద్ మండల, పట్టణ, సైదాపూర్, చిగురుమామిడి, భీమదేవరపల్లి కోఆర్డినేటర్లు మామిడి తిరుపతి, వరయోగుల శ్రీనివాస్, సంతోష్, కంది రమణారెడ్డి, శంకర్, నాయకులు బత్తుల శంకర్, కుమార్, షారుఖ్, వెంకటేష్, ఆంజనేయులు, జైపాల్, సమ్మయ్య, హాసన్ తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణా కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా దావు సంపత్ రెడ్డి

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

రామకృష్ణారెడ్డి కాలనీ రెడ్డి సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు దావు సంపత్ రెడ్డి, ఉపాధ్యక్షులు గుజ్జుల తిరుపతి రెడ్డి, వడాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎడ్ల భూం రెడ్డి, కోశాధికారి సంది మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శులు ఎన్నం మహేందర్ రెడ్డి, దులుగుంటి చంద్రశేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు గుజ్జుల లక్ష్మారెడ్డి, దావు శేఖర్ రెడ్డి, కట్కూరి లక్ష్మారెడ్డి, గుజ్జుల రాజిరెడ్డి, దులుగుంటి ప్రభాకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు గుజ్జుల రవీందర్ రెడ్డి, దావు రాజిరెడ్డి, కొమ్మెర మల్లారెడ్డి, పిన్నింటి నారాయణ రెడ్డి, చిట్టిమల్ల ప్రకాష్ రెడ్డి, ముఖ్య సలహాదారులు సంది రాంరెడ్డి, దులుగుంటి రాఘవ రెడ్డి, పిన్నింటి రాజిరెడ్డి, కట్కూరి రఘుపతి రెడ్డి, గుజ్జుల పెద్ద అనంత రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కొమ్మెర విజేయేందర్ రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీసాల అంజయ్య, ఉప సర్పంచ్ గుజ్జుల ప్రణీత్ రెడ్డి, సంఘ సభ్యులు ఉన్నారు.

టిఎల్‌పి ఆధ్వర్యంలో బస్తీ బాట-పల్లె బాట

గోదావరిఖని, ప్రభాతవార్త

తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన బస్తీ బాట-పల్లెబాట కార్యక్రమాన్ని రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 36, 37, 45, 46వ డివిజన్లలో ఆదివారం నిర్వహించారు. డివిజన్లలోని తిలక్‌నగర్ డౌన్, రమేష్ నగర్ క్వార్టర్స్, చంద్రశేఖర్ నగర్, ఒడియా గుడిసెలు, ఎన్టీఆర్‌నగర్, ద్వారక నగర్ ఏరియాలలో వాడవాడల తిరుగుతూ ప్రజా సమస్యలను పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గొర్రె రమేష్ అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యల పరిష్కారం ఆధ్వర్యంలో పార్టీ తరుపున కృషి చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు అల్లప్ప తిరుపతి, గోదావరిఖని పట్టణ అధ్యక్షులు గాజుల రమేష్, నాయకులు జక్కం కవిత, టి.రజిత, కోదాడ శివరాం, అఖిల్ వర్మ, కుమారి, ల క్ష్మి, మల్లేశ్వరీ, రాజేశ్వరీ, కొమురమ్మ, యాదమ్మ, ఓదెమ్మ, ఝాన్సీ తదితరులున్నారు.

మాహోర్ రేణుక మాత ఆలయం సందర్శించిన ఎమ్మెల్యే రవి శంకర్

మల్యాల, ప్రభాత వార్త:

మహారాష్ట్రలోని మాహోర్ రేణుక మాత శక్తిపీఠంను ఆదివారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రేణుక మాత ఆలయంలో మొక్కులు తీర్చుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు భారత రాష్ట్ర సమితి మల్యాల మండల శాఖ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, నాయకులు ఆనందం, వంశీధర్, మారంపల్లి నారాయణ, చింతపండు యాదయ్య, పూడూరి మల్లేశం, మోత్కూరి సురేష్, అంజయ్యలు పాల్గొన్నారు.

అభివృద్ధి కమిటి నూతన కమిటి ఎన్నిక

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

పట్టణంలోని విద్యానగర్ అభివృద్ధి కమిటి నూతన కమిటిని అదివారం ఎనుకున్నారు.అధ్యక్షుడుగా తిరుపతి రెడ్డి ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడిని మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పట్టణ అధ్యక్షుడు శాలువతో ఘనంగా సత్కారించారు.ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నాందుకు కమిటి అభివృద్ధికి కృషి చేస్తాన్ని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో గోల్డ్ మెడల్స్ సాధించిన జమ్మికుంట క్రీడాకారులు

జమ్మికుంట, ప్రభాత వార్త:

ఆదివారం పరకాలలో జరిగిన 31 ఇంటర్ స్టేజ్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ లో జమ్మికుంట డ్రాగన్ స్కూల్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ ఇండియా ఇన్స్ట్రక్టర్ సుంకరి యాదగిరి ఆధ్వర్యంలో విద్యార్థులు దీమే అనిక్ రాం గుప్తా దాట్ల ఆదిత్యలు పాల్గొన్నారు. కటాస్ విభాగంలో ఆదిత్య అనిక్ రాం గుప్తాలు గోల్డ్ మెడల్ సాధించగా స్పారింగ్ విభాగంలో అనిక్ రామ్ గోల్డ్ మెడల్, ఆదిత్యా సిల్వర్ మెడల్ సాధించారు. వీరికి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేతుల మీదుగా పతకాలు, సర్టిఫికేట్లు అందించారు.

కొండగట్టు అంజన్న సన్నిధీలో న్యాయమూర్తులు పూజలు

మల్యాల, ప్రభాత వార్త:

ప్రముఖ పుణ్యక్షేతం శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం పలువురు న్యాయమూర్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రిన్సిపల్ జడ్జీ నాగరాజు, కరీంనగర్ సెకండ్ అడిషనల్ జిల్లా జడ్జీ వాణీలు వేరువేరుగా వచ్చి శ్రీ స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి సాంప్రదాయ రీతిలో స్వాగతించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు.

నేడు పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

మల్యాల, ప్రభాత వార్త:

విద్యుత్ సరఫరాలో లోపాలు లేకుండా మెరుగైన విద్యుత్ సరఫరా అందించేందుకు గాను సోమవారం తిరుమలపూర్ లైన్‌లో ప్రత్యేక మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నందున మల్యాల, కోడిమ్యాల మండలాల పరిధీలోని పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని మల్యాల విద్యుత్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ బాలలింగం ఒక ప్రకటనలో తెలిపారు. స్పెషల్ మెయింటెన్స్ పనుల నిర్వహణ వలన సోమవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు మల్యాల మండలం మద్దుట్ల, రాంపూర్, కొడిమ్యాల సబ్ స్టేషన్ పరిధీలో గల తిరుమల ఫూర్ గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నందున వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవం

-- జెట్టి రాధకు విశిష్టత గ్రహీత అవార్డు అందించిన జడ్పి చైర్మన్

ఓదెల, ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా కేంద్రంలో ప్రెస్ భవనంలో అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా కవి సమ్మేళనం నిర్వ హిం చారు. ఈ కవి సమ్మేళనం కార్యక్రమంలో ఓదెల మండలం ఇందుర్తి యుపిఎస్ లో హెచ్ఎం గా విధులు నిర్వహిస్తున్న యుపిఎస్ ప్రధాన ఉపాధ్యక్షులు జెట్టి రాధా మంచి గీతాన్ని ఆలకించారు. జెట్టి రాధకు కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ విశిష్టత గ్రహీత అవార్డును అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రావుల రాజేశం, రాష్ట్ర సహ అధ్యక్షులు సతీష్ రెడ్డి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నోముల శ్రీనివాస్ రెడ్డి, డా. కల్వకుంట్ల రామకృష్ణ, ప్రిన్సిపల్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ కాలేజీ కరీంనగర్, రచయిత వడ్డేపల్లి క్రిష్ణ, అన్నవరం దేవేందర్ లు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

తంగళపల్లి, ప్రభాతవార్త :

తంగళపల్లి మండలంలోని గోపాల్‌రావుపల్లె గ్రామానికి చెందిన సగ్గుపాటి దుర్గయ్య గత కొన్ని రోజుల క్రితం మరణించగా కష్టాల్లో ఉన్న దుర్గయ్య కుటుంబానికి మాజీ సర్పంచ్, రెడ్డి సంఘం అధ్యక్షుడు ఎసిరెడ్డి రామ్‌రెడ్డి 3 వేలు ఆర్థికసాయం అందిం చారు. ఈ సందర్భంగా ఆర్థికసాయం అందించిన రామ్‌రెడ్డికి దుర్గయ్య కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సగ్గుపాటి నరేష్, మొలిగె పోచయ్య, ఎల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రగతి పథంలో పల్లెలు

- ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్

- సీతంపేటలో సిసి రోడ్డు పనుల ప్రారంభం

ముత్తారం, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సిఎం కెసిఆర్ నాయకత్వంలో ప్రగతి పథంలో పరుగులు పెడుతున్నాయని ముత్తారం ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అన్నారు. మండలంలోని సీతంపేట గ్రామంలో 5లక్షల రూపాయల ఎన్ఆర్ఇజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆయన ఆదివారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీమాంధ్రుల పాలనలో తెలంగాణ పల్లెలు అభివృద్ధికి అమడ దూరంలో ఉండేవని, కనీస మౌళిక సదుపాయాలు కూడా ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని, ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పాటు జరిగిన తరువాత పల్లెల అభివృద్ధిపై సిఎం కెసిఆర్ ప్రత్యేక దృష్టి సారించారని, ప్రతీ గ్రామంలో సిసి రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీలు, తాగునీరు ఇతరత్రా కార్యక్రమాలు చేపడుతూ పల్లె ప్రజల సమ్యలను పరిష్కరి స్తున్నా రని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, ఉప సర్పంచ్ జక్కుల ఓదెలు, బిఆర్ఎస్ నాయకులు నాంసాని సమ్మయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కూరాకుల ఓదెలు, మాజీ సర్పంచ్ గంగుల రాజలింగు, వార్డు సభ్యులు శ్రీనివాస్, మామిడి సంపత్ తదితరులున్నారు.

వ్యవసాయ బావిలో పడి వృద్ధురాలు మృతి

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని ఆరవెల్లి గ్రామానికి చెందిన పన్నాటి లక్ష్మీ (80) వృద్ధురాలు శనివారం రాత్రికాల సమయంలో వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గత కొన్ని రోజుల నుండి ఆనారోగ్య సమస్యలతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది బావిలో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులు శ్రీనివాస్ పిర్యాధు మేరకు కేసూ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎఎస్ఐ సత్తయ్య తెలిపారు.

అర్హులైన వారందరికి వృద్ధాప్య వితంతు పెన్షన్లు మంజూరు చేయాలి

రామడుగు ప్రభాతవార్త:

అర్హులైన వారందరికి వృద్ధాప్య వితంతు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని గోపాల్‌రావుపేట సర్పంచ్ కర్ర సత్యప్రసన్న వెంకటరాంరెడ్డి ఎంపిడిఒ రాజీవ్‌మల్హోత్ర ను కోరారు.గోపాల్‌రావుపేట గ్రామంలో అర్హులైన వారికి సంబందించిన 12 మంది వృద్ధాప్య ఫించను దరఖాస్తులను ఎంపిడిఒ కుఅందజేశారు. ఈ సందర్భంగా కర్ర సత్యప్రసన్న వెంకట్‌రామ్‌రెడ్డి మాట్లాడుతూ వృద్ధాప్య ఫించన్ పొందుతున్న భర్త చనిపోతే బార్యకువితంతు పెన్షన్‌వెంటనే మంజూరు చేయాలని నిబందనలు ఉన్నందున పెండింగ్‌లో ఉన్న వారందరికి వితంతు ఫించన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావుపేట బిఆర్ఎస్ సీనియర్ నాయకు డు ఎడవెల్లి పాపిరెడ్డి పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కిష్టంపల్లె చివరి నుంచి పోచమ్మ టెంపు వరకు రూ.5లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం పనులకు ఆదివారం కమాన్‌పూర్ ఉప సర్పంచ్ బొజ్జ రాజాసాగర్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ చొరవతో మండలలో రోడ్లకు మహర్దశ వచ్చిందని అన్నారు. జడ్జి చైర్మన్ పుట్ట మధు ప్రత్యేక చొరవతో రూ.5లక్షల నిధులు మంజూరు అయ్యాయని అన్నారు. కార్యక్రమంలో స్థానిక వార్డు సభ్యులు గసిగంటి అజయ్, సింగల్ విండో డైరెక్టర్ ఆడువాల చంద్రయ్య, నాయకులు కమ్మగోని అనిల్‌తోపాటు తదితరులున్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోనరావుపేట,ప్రభాతవార్త

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్‌ను పట్టుకున్నట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన చొక్కుల దేవరాజుకు చెందిన ట్రాక్టర్ గ్రామశివారులో గల మూలవాగు నుంచి ఆదివారం ఉదయం ఇసుక తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు టీఎస్ 02ఈఏ 5627 నెంబర్ గల ట్రాక్టర్‌ను పట్టుకోని, స్టేషన్‌కు తరలించడం జరిగిందన్నారు. ట్రాక్టర్ యజమానికి దేవరాజు, డ్రైవర్ పిట్టల గంగాధర్ పై కేసు నమోదు చేశామన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రెండో సారి పట్టుబడితే తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసి, మూడోసారి పట్టుబడితే ట్రాక్టర్‌ను జప్తు చేస్తామని ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.

హైనా దాడిలో లేగదూడ మృతి

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురు మామిడి మండలం సుందరగిరి గ్రామంలో శనివారం రోజున రాత్రి సమయంలో హైనా చేసిన దాడిలో లేగ దూడ మృతి చెంది నట్లు రైతు తెలిపాడు. వివరా ల్లోకి వెళితే గ్రామానికి చెందిన గండికోట చిన్న శ్రీనివాస్‌కు చెందిన వ్యవ సాయ పెంపక లేగదూడపై హైనా చేసిన దాడిలో తీవ్రంగా గాయలై మృతి చెందినట్లు తెలిపారు. హైనా కేవలం లేగదూడ వీపు భాగాన్ని మాత్రమే తిన్నట్లు రైతు తెలిపాడు. ఇట్టి విషయాన్ని ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించినట్లు, రోజు వారిలాగే వ్యవసాయ పొలం వద్ద కట్టేసి ఉంచిన లేగదూడపై దాడి జరిగిందని రైతు శ్రీనివాస్ గొల్లుమంటున్నాడు.

రైలు ప్రమాదంలో మహిళా మృతి

ఓదెల, ప్రభాత వార్త:

రైలు ప్రమాదంలో మహిళా మృతి చెందిన సంఘటన ఓదెల మండలంలోని పోత్కపల్లి రైల్వే స్టేషన్‌లో జరిగింది. వివరాల ప్రకారం..... కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్లయ్య పల్లి గ్రామానికి చెందిన శ్రీమంతుల భాగ్యమ్మ (55) తన మనవడు హర్షవర్ధన్ (9) ఉదయం 11 గంటల సమయంలో బెల్లంపల్లికి పోయే సందర్భంలో పోత్కపల్లి రైల్వే స్టేషన్‌లో సింగిరేణి ఫాస్ట్ ప్యాసెంజర్ ఎక్కే సమయంలో కాలుజారి రైలు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందిందని, ముందే రైలు ఎక్కిన హర్షవర్ధన్ అయోమయానికి గురై కిందకి దూకడంతో తీవ్ర గాయాలు అయ్యాయని, చికిత్స నిమిత్తం కరీంనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు ప్రయాణికులు తెలిపారు. వెంటనే రైల్వే పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెగడపల్లి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

పెగడపల్లి - ప్రభాతవార్త :

మండలంలోని పెగడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.అనన్య, వి.మాధురి కరీంనగర్ కలెక్టర్ కర్ణన్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. కోరమండల్ గర్ల్స్ చైల్డ్ స్కాలర్‌షిప్ లో బాగంగా ఉమ్మడి జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆడిటోరియంలో తొమ్మిదవ తరగతిలో మంచి ప్రతిభ కనభరిచిన ఇద్దరు విద్యార్థులకు వారు ఎంచుకున్న 50 పాఠశాలలకు బహుమతులు అందజేశారు. పెగడపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులలో మొదటి బహుమతి అనన్య రూ.5 వేయిలు, రెండవ బహుమతి మాధురి రూ. మూడు వేయిలు స్కాలర్‌షిప్ అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా 100 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆడిసనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్, విద్యాధికారి జనార్దన్ రావు, కోరమండల్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సదన్ కుమార్ తదితరులు ఉన్నారు. ఇద్దరు బాలికల ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యయులు లచ్చయ్య, సర్పంచ్ మేరుగు శ్రీనివాస్, ఎంపిటిసీ జమున స్వామి, మండల విద్యాధికారి శ్రీనివాస్, ఎస్ఎంసీ చైర్మన్ లావణ్య విద్యార్థులకు అభినంధనలు తెలిపారు.

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలి

బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి

పెగడపల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి అన్నారు. మండలంలోని ఐత్‌పల్లి గ్రామంలో ఆదివారం గ్రామ శాఖ అధ్యక్షులు ద్యావ వెంకట్ రెడ్డి

అధ్వ ర్యంలో గ్రామ అనుబంధ శాఖ కార్యవర్గాలతో సమావేశాన్ని నిర్వ హించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకెళ్లాలని, కార్యకర్తలు ఐక్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునాచ్చారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, సర్పంచ్ కొండయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, నందగిరి, నంచర్ల సింగల్‌విండొ చైర్మన్‌లు కర్ర భాస్కర్ రెడ్డి, మంత్రి వేణుగోపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నాయకులు మాదారపు కర్ణాకర్ రావు, రహీం, జానీ పాష, విజయ్ యాదవ్, తడగొండ సాగర్, సోల్లేటి సంతోష్, జేరిపోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సరస్వతీ యజ్ఞం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ఆదివరహ స్వామి దేవాలయంలో 470వ శ్రీ సరస్వతీ యజ్ఞం ఆదివారం నిర్వహించారు. సిద్ధిపేట జిల్లా అనంతసాగర్ శ్రీ సరస్వతీ క్షేతం బ్రహ్మశ్రీ అష్టకాల నరసింహ రామ శర్మ నిర్వహణలో యాంసాని లత చంద్రశేఖర్ ఈ యజ్ఞం చేవట్టారు.

ఏప్రిల్ 5న ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి

- సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు

మంథని - ప్రభాతవార్త

కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా ఏప్రిల్ 5న ఛలో ఢీల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ కోరారు. ఆదివారం మంథని పట్టణంలో ఏర్పాటు చేసిన కార్మిక సదస్సులో వారు మాట్లాడారు. కేంద్రప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకంగా రైతు వ్యవ సాయ కార్మిక సంఘాల అఖిల భారత కమిటీ పిలుపు మేరకు ఛలో ఢీల్లీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామల కార్మికులు, రైతులు,

వ్యవసాయ కూలీలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను వ్యవసాయాన్ని మొత్తం ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు అప్పగించిందన్నారు. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు, చట్టాలు, సౌకర్యాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్‌లుతీసుక వచ్చింద న్నారు. యువకులు, మహిళలు, బడుగు, బలహీన వర్గాల హక్కులను హరించే పద్ధతిలో కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం వ్యవహరిస్తుందని అదే విధంగా మతోన్మాదం రెచ్చ గొడుతూ ప్రజల మధ్యన చిచ్చు పెట్టి పబ్బం గడుపు కుంటుందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 5న చేపట్టే ఛలో ఢీల్లీని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి గొర్రెంకల సురేశ్ అధ్యక్షత వహించగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల సందీప్, ఎరుకల సాగర్, బాపు రవి, వడ్లకొండ రాజయ్య, ఎడ్లపల్లి రాజయ్య, శ్రావణ్, బాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అనసూయమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత

రామగిరి, మార్చి05, ప్రభాతవార్త

మంథని చంద్రుపట్ల అనసూయమ్మ చారిట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర బీజెపి నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి (ట్రస్టు చైర్మెన్) ఇటీవలే మరణించిన వ్యక్తి కుటుంబంకు బియ్యంను అందజేశారు. వివరాల్లోకి వేళ్ళితే ఆదివారం మండలంలోని ఆదివారంపేట్‌కు చెందిన కన్నూరి ఈశ్వరమ్మ ఇటీవలే మరణించారు. కాగా వారి కుటుంబంను పరామర్శించిన రాష్ట్ర బీజెపి నాయకులు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి వారి వంతుగా 50కేజిల బియ్యంను అందజేశారు. ఈకార్యక్రమంలో ఆయన వేంట బిజేపి సీనియర్ నాయకులు మూల్మూరి శ్రీనివాస్, కన్నూరి మోహన్, రత్నం, రమేష్, కృష్ణ, దుర్గయ్య, సతీష్, యాట భూమేష్, తొట్ల రాజు, శ్రీకాంత్, సంపత్, తదితరులున్నారు.

వృద్ధ కళాకారులను ఆదుకోవాలి

వేములవాడ, ప్రభాతవార్త :

వృద్ధకళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని వేములవాడ నృత్యకళానికేతన్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యెల్లా పోశెట్టి అన్నారు. నృత్యకళానికేతన్‌లో జిల్లా సాంస్కృతిక కళా సంస్థల సమాఖ్య కళాకారుల సమావేశం జిల్లా అధ్యక్షులు సావనపల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యెల్లా పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు తెలంగాణ ధూంధాంలో ఆటపాటలతో సాధించిన ఘనత కళాకారులదేనని చెప్పడం చాలా సంతోషమన్నారు. కళాకారులను మరిచిపోకుండా అర్హులైన వృద్ధ కళాకారుల కొత్త దరఖాస్తులు స్వీకరించి పెన్షన్ మంజూరు చేయాలని, అలాగే అర్హులైన కళాకారులకు రెండు గదుల ఇండ్లను మంజూరు చేసి ఆదుకోవాలన్నారు. ప్రాచీన కళలు కనుమరుగు కాకుండా చూడాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళాకారులందరికీ వెంటనే ప్రభుత్వంచే గుర్తింపు కార్డులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యెల్లా పోశెట్టి, బొడ్డు రాములు, సావనపల్లి శ్రీనివాస్, వారాల దేవయ్య, బుర్రి శంకరయ్య, కేశన్నగారి రాధిక, గంగ శ్రీకాంత్, ఆడెవు చందు, బొడ్డు నారాయణ, ఎండీ ముస్తఫా, తాటికొండ లత, వనం రాజయ్య, మామిండ్ల సత్తయ్య, అన్నారపు హరీష్, మారం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమ సంఘం అధ్యక్షులుగా ముత్త నరేష్

రామడుగు ప్రభాతవార్త:

మండలంలోని గోపాల్‌రావుపేట గొల్ల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడిగా ముత్త నరేష్ 21 ఓట్ల తేడాతో సమీప ప్రత్యర్థి పై గెలుపొందారు. ఈ సందర్భంగా అధ్యక్షులు ముత్త నరేష్ మాట్లాడుతూ గొల్ల కురుమ సంఘం అభివృద్ధికి ఇక నుంచి ఆహర్నిషలు కృషి చేస్తానని తనపై ఎంతో నమ్మకంతో గెలిపించిన కుల సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘ పెద్దలు నాయకులు పాల్గొన్నారు.

కమనీయం రమణీయం
శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణం

- భారీగా తరలివచ్చిన భక్త జన సందోహం...

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో ప్రహ్లాద పర్వతంపై వెలసిన శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి కళ్యాణం ఆదివారం అత్యంత వైభవంగా, కన్నుల పండువగా జరిగింది. ప్రతి సంవత్సరం అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారి కళ్యాణానికి గ్రామ సర్పంచ్ న్యాత విజయ జార్జ్, ఆలయ కమిటీ చైర్మన్ కటకం మల్లేశం, మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతిరెడ్డి, ఉపసర్పంచ్ గడ్డం శ్రీనివాస్‌రెడ్డి దంపతులు తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యుల ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. మాజీ సర్పంచ్ గడ్డం పద్మ తిరుపతిరెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ వేడుకలకు సెస్ మాజీ చైర్మన్ అల్లాడి రమేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మూడపల్లి సర్పంచి చిలుక అంజిబాబు, నాయకులు ఏనుగు లచ్చిరెడ్డి, లింగంపల్లి బాబు, కటకం చంద్రయ్య, కొండ లక్ష్మణ్, మల్యాల గంగనర్స య్య, అంబాల రామస్వామి, వికృతి శ్రీనివాస్, దాసు, గంప కైలాసం, బుర్ర వెంకట్‌గౌడ్, చింతలపల్లి మునీందర్‌రెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై మహిళలతో ప్రత్యేక సమావేశం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో పర్యటిస్తున్న ట్రైన్ ఐఎస్ఎస్ ఆఫీసర్స్ ఆదివారం గ్రామంలో పర్యటించి గ్రామ అభివృద్ధిపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు.స్వయం సంఘాల ద్వారా మహిళలు ఆర్థిక స్వావలంభనం పై పావుల వడ్డీ రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం పై మహిళా సంఘాలు గ్రూపులతో మాట్లాడి తెలుసుకున్నారు. వీరి వెంట సర్పంచి వెంకటేశ్వరరావు,అనిల్‌రెడ్డి,సీసీ జ్యోతిలు ఉన్నారు.

ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

మంథని - ప్రభాతవార్త

ఇంటర్‌స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మంథని షాటోకాన్

కరాటే విద్యార్థులు ప్రతిభ కనభర్చి మెడల్స్ సాధించారు. ఆదివారం వరంగల్‌జిల్లా ఖాజీపేట్ వాసవి కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇంటర్ స్టేట్ ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్‌లో మంథని విద్యార్థులు కటా విభాగంలో 8గోల్డుమెడల్స్, 2 సిల్వర్‌మెడల్స్, 1బ్రౌంజ్ మెడల్ సాధించారని ఇన్స్‌స్టక్టర్ కొండ్ర నాగరాజు తెలిపారు. వీరిలో గోల్డుమెడల్స్ సాధించిన విద్యార్థుల్లో బీర ఆదిత్య తేజ, వడ్లకొండ శ్రీవిన్య, మిట్ట ఆశ్విత, తుమ్మల శ్రీనిధి, బోనాల హరిక, నంద ఐశ్వర్య, ఎన్. అనిరుద్, శండిత్య, సిల్వర్‌మెడల్స్ సాధించిన విద్యార్థుల్లో ఎన్. నిక్షిప్ సాయి, గురిజల గగన్, బ్రౌంజ్ మెడల్ సాధించిన విద్యార్థి సేపురి మనిదీప్ ఉన్నారని ఆయన తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను మంథని షాటోకాన్ కరాటే జోనల్ ఇన్స్‌స్టక్టర్ నూకల బానయ్య, సీనియర్ ఇన్స్‌స్టక్టర్ శంకర్‌గౌడ్ అభినందించారు.

రామస్వామి గోపాలస్వామి నూతన పాలకవర్గం ఎన్నిక

మంథని రూరల్ - ప్రభాతవార్త

మండలంలోని గుంజపడుగు గ్రామంలోని శ్రీ రామస్వామి గోపాలస్వామి దేవాలయం నూతన పాలకవర్గ కమిటీ ఆదివారం ప్రమాణస్వీకారం చేసింది. కమిటీ అధ్యక్షునిగా పెయ్యల రాజయ్య, ధర్మకర్తలుగా కండె రమేశ్, వెల్లి శ్రీధర్, బొగె తిరుపతి, బొంగొని రాధమ్మ ఎన్నికకాగా వెల్దిరామారావు దేవాలయం అర్చకపూజారిగా ప్రమాణస్వీకారం చేశారు.

మల్యాల మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పవన్

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మల్యాలకు చెందిన బట్టు పవన్ కుమార్ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా విశ్వనాథం, రామకృష్ణ, రమేష్, కార్యదర్శిగా సూర మహేష్, సహ కార్యదర్శులుగా కటకం రవి, జగన్, కోటేష్, నరసింహులు, లక్ష్మినారాయణ, కోశాధికారిగా కొంజర్ల శంకరయ్య, కార్యవర్గ సభ్యులుగా బట్టు నాగరాజు, గంప అశోక్, బట్టు రాజేందర్, కేశెట్టి సంతోష్, శనిగరపు సతీష్, పుల్లూరి రాజేందర్, శ్రీను, ఎర్ర సాగర్, గాదె ప్రభాకర్, కట్కం శేఖర్, గుడిసె శ్రీనివాస్ లు ఎన్నికైనట్లు సంఘం నాయకులు తెలిపారు.

అన్ని వర్గాలను కలుపుకుపోతేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

పార్టీలకతీతంగా కేసీఆర్‌కు అండగా నిలవాలి
దేశ రాజకీయాలు కేసీఆర్‌తోనే సాధ్యం;
మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

రామన్నపేట, మార్చి5 ప్రభాతవార్త

అన్ని వర్గాల ప్రజలను పార్టీలకతీతంగా కలుపుకుపోతేనే గ్రామాల అభివృద్ధి సాధ్యపడుతుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని వెల్లంకి గ్రామ సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి తాత-నానమ్మలైన ఎడ్ల వెంకట్‌రెడ్డి పార్వతమ్మల స్మారకార్థం తన స్వంతఖర్చులతో సుమారు 80లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయితీ నూతన భవనాన్ని ఆదివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలో నిరుపేదలకు గతంలో ఇచ్చిన ప్లాట్లకు మౌళిక సదుపాయాల ఏర్పాటుకు 2కోట్ల రూపాయలను మంజూరు చేయిస్తానని, గ్రామాల్లో ప్రతీ ఇంటి ఆవరణలో పూల మొక్కలను విధిగా పెంచుకోవాలని సూచించారు. ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్న ఏనాయకుడైనా రాజకీయాల్లో రాణించి ప్రజలకు సేవ చేయగలుగుతాడని, తల్లిదండ్రుల, కుటుంబసభ్యుల ప్రోత్సాహంతో ఆ రంగంలో పరిణితి చెందగలుతారని చెప్పారు. అంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జిల్లా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ ఇంటికీ ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశప్రజలు కేంద్ర రాజకీయాల్లో కే.సీ.ఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.ప్రతీ గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలకు అధిక నిధులు వెచ్చిస్తున్నట్లు వెల్లంకి గ్రామానికి సెంట్రల్ టీం నుండి అవార్డును దక్కినట్లు, గ్రామానికి మరో 50లక్షల రూపాయలను మంజూరు చేయిస్తున్నట్లు వీటి ద్వారా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 12శాసన స్థానాల్లో బి.ఆరెస్ అభ్యర్థులే గెలుపొందుతారని వారు ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచి ఎడ్ల మహేంధర్‌రెడ్డి పుట్టినరోజు సందర్భగా గ్రామంలోని మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో

ప్రముఖ సాహితీవేత్త కూరెళ్ళ విఠలాచార్య, ఎం.పి.పి కన్నెబోయిన జ్యోతిబలరాం, జెడ్పీ.టీ.సి వున్న లక్ష్మీజగన్‌మోహన్, టీఆరెస్ మండల అధ్యక్షులు మందడి ఉదయ్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, వైస్ ఎం.పి.పి నాగటి ఉపెందర్, సర్పంచులు అప్పం లక్ష్మీనర్సు, రేఖ యాదయ్య, పిట్ట రాంరెడ్డి, మెట్టు మహేంధర్‌రెడ్డి, ఎం.పి.టీ.సిలు తిమ్మాపురం మహేంధర్‌రెడ్డి, లక్ష్మమ్మ, వేమవరం సుధీర్‌బాబు, మార్కెట్ వైస్‌చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షులు బొక్కా మాధవరెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు ఎం.డి ఆమేర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి

.ఎస్ఐ రమేష్

చింతపల్లి,మార్చి5, ప్రభాతవార్త:

విద్యార్థులు చదవుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని చింతపల్లి ఎస్ఐ రమేష్ అన్నారు. ఆదివారం తిదేడు గ్రామంలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆటలు శారీరక ధారుఢ్యాన్ని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ,విద్యార్థులు చదువుతో పాటు ఆటలపై ఆసక్తి పెంచుకోవాలని అన్నారు. అదేవిదంగా క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయిని అన్నారు. గ్రామంలో టోర్నమెంటు ప్రారంభించడం సంతోషకరమన్నారు. టోర్నమెంటులో గెలుపొందినవారికి ప్రథమ బహుమతి 30116 రూపాలయలను వెల్లంకి శంకర్‌రావు, ద్వితీయ బహుమతి 20116రూపాయలను తిదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డిలు అందిస్తారిన తెలిపారు. అనంతరం ఆయన స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిదంగా జాతర ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి, ఉప సర్పంచ్ ధరణిపతి రమణారావు,మ్రు పాండురంగారావు,మాజి సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్,శివర్ల అంజయ్య ,షైక్‌బాలేమియా, తిరుమని పాపయ్య, శివర్ల శంకర్‌యాదవ్, గంటేల శ్రీనివాస్, కలగోని రాజశేఖర్, శివర్ల కృష్ణ, ఆర్గనైజర్లు వాసు, కిరణ్, ప్రవీణ్, సందే కిరణ్,క్రీడాకారులు, గ్రామ ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండ

దేవరకొండ, మార్చి5, ప్రభాతవార్త:

బిఆర్ఎస్‌తో పూర్తి భరోసాతో పలు పార్టీల నుండి నాయకులు,కార్యకర్తలు బిఆర్ఎస్‌లో చేరుతున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండలం మనవత్ తండాకు చెందిన 50మంది బిఆర్ఎస్ లో రవీంద్రకుమార్ సమక్షంలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా రవీంద్రకుమార్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.బిఆర్ఎస్ అందరికి అండగా ఉంటుందన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి శ్రీరామ రక్షగా ఉన్నాయన్నారు.100రూపాయలు చెల్లించి పార్టీ సభ్యత్వం పొంది మీతి చెందిన కార్యకరనత కుటుంబానికి 2లక్షల భీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు సభ్యత్వాల నమోదులో టిఆర్ఎస్ రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో

ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ముత్యాల సర్వయ్య, రైతుబంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు రమావత్ మోహన కృష్ణ, కుమార్, శోభన్ , మహేష్, రమేష్, మునళ్ళ, వెంకట్‌రెడ్డి, సాయిలు, నారాయణరెడ్డి,రమేష్, రాజేష్, విజయ్ ,తదితరులు పాల్గొన్నారు.

పంచాగ ఆవిష్కరణ

చండూరు,మార్చి5, ప్రభాతవార్త:

మునుగోడు బ్రహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చండూరులోని శ్రీ హరిహరి పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆదివారం శోభకృత్ నామ సంవత్సర పంచాగ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బేరం బాస్కర శర్మ, ఉప్పల బాలసుబ్రమణ్య శర్మ ,మునుగోడు బ్రాహ్మణ పరిషత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చిరువెల్లి ప్రవీణ్ శర్మ, కార్యదర్శి మాడ పాపయ్య శర్మ , ట్రెజరర్ భీమవరపు వెంకటరమణ శర్మలు హాజరై పంచాగ ఆవిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో చిరువెల్లి హరికిషన్ శర్మ, అజయ్ శర్మ, లోక వెంకట్ శర్మ, లోక సాయినాథ శర్మ, మాడ వెంకటరమణ శర్మ, మాడ సుదాకర్‌శర్మ, పెద్ది శ్రీధర్ శర్మ,ఉప్పల అభిలాష్ శర్మ,తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలపై సిపిఐ తీవ్ర ఖండన

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

యాదగిరిగుట్టలో బిఆర్ఎస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీపీఐపై చేసిన వ్యాఖ్యలు ఆదివారం ఆపార్టీ తీవ్రంగా ఖండించింది. పట్టణంలోని బస్టాండ్ యధావిధిగా కొనసాగించాలని, కొండపైకి ఆటోలను అనుమతించాలి, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పాత హై స్కూల్ గ్రౌండ్‌లో భక్తుల సౌకర్యం కోసం వెయ్యి గదుల నిర్మాణం చేయాలని, రిటైర్డ్ అయిన దేవస్థానం ఈఈను తొలగించి ఐఏఎస్ అధికారులను నియమించాలని పట్టణంలోని బ్రిడ్జిని తొలగించాలని డిమాండ్ చేస్తూ యాదగిరిగుట్ట పట్టణంలో సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, బిజెపి, అమ్ ఆద్మీ పార్టీ, ఎమ్మార్పీఎస్, బీసీ సంగం, విద్యార్థి యువజన, మహిళా సంఘాలు, ఆటో కార్మికులతో కలిసిపై హక్కుల సాధ కొరకు ఐక్య కార్యచర కమిటీ వేసుకుని పోరాటం చేస్తూ బందును కూడా విజయవంతంగా చేయడంతో ఈ యొక్క ఉద్యమం బలపడుతుందని అసూయతో బిఆర్ఎస్ పార్టీ నాయకుఉల పత్రిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. బస్టాండ్ కోసం ఏ రోజు పోరాటం చేయని సిపిఎం పార్టీ రాజకీయా ప్రయోజనాల కొరకు నేడు ద్వంద నీతిని అవలంబిస్తుందని మా పార్టీపైన చేసిన అబద్ధపు ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మేము బస్టాండ్ యధావిదిగా ఉండాలని, 4 మార్చి 2017 సంవత్సరంలో పట్టన ప్రజలతో పదివేల సంతకాలు సేకర చేసి జిల్లా కలెక్టర్‌కి, రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించిన విషయం గుర్తుచేశారు. 2019లో మండలంలోని సమస్యలన్నీ పరిష్కరించాలని మూడు రోజుల పాదయాత్ర నిర్వహించి ఎమ్మార్వోకు మెమొరడం ఇచ్చే సందర్భంగా బస్టాండ్ యధావిధిగా ఉంచాలని, ఆ సందర్భంగా కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, 13 నవంబర్ 2020 రోజున కూడా బస్టాండ్ యధావిధిగా ఉంచాలని ఆర్టీసీ డిపో ముందు ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారని, 8 మార్చి 2021న సీపీఐ, సీపీఎం పార్టీలుతో కలిపి జిల్లా కలెక్టర్‌కు బస్టాండ్ విషయం ఇవ్వడం జరిగిందని, ప్రజా సమస్యలపైన నిరంతరం పోరాటం చేస్తున్న మా పార్టీపైన తప్పుడు ఆరోపణలు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని మళ్లీ ఇటువంటివి తప్పుడు ఆరోపణ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పేరబోయిన పెంటయ్య, మండల సహాయ కార్యదర్శి పేరబోయిన మహేందర్, మండల కార్యవర్గ సభ్యులు అరే పుష్ప, పేరబోయిన బంగారు, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు కంబాల వెంకటేష్, మున్సూర్ పాషా, శంకర్ తదితరులు పాల్గొన్నారు.